RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 16, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 17 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## కీలక వాణిజ్య చర్చలకు ముందు, అమెరికా ప్రతినిధితో భారత రాయబారి భేటీ



- ఇండియా హౌస్‌లో జేమీసన్ గ్రీర్‌తో వినయ్ మోహన్ క్వాత్రా సమావేశం
- సమావేశంలో పాల్గొన్న అమెరికా జాతీయ భద్రతా మాజీ సలహాదారు
- ట్రేడ్ డీల్ కోసం వచ్చే వారం అమెరికా వెళ్లనున్న భారత బృందం

## ఆధిపత్యం కోసం చూస్తే క్షిపణితో దాడి చేస్తాం

### అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



- హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నిస్తోందన్న ఇరాన్
- మేం క్షిపణి దాడి చేస్తే అమెరికా నౌకలు ధ్వంసమవుతాయని హెచ్చరిక
- మేం దాడి చేస్తే అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని వ్యాఖ్య

## అమెరికా స్థావరాలపై ఇరాన్ నిఘా..

## సాయం చేసిన చైనా శాటిలైట్!



- గతేడాది రహస్యంగా శాటిలైట్‌ను సమకూర్చుకున్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్
- సౌదీ, జోర్డాన్, ఇరాక్‌లోని యూఎస్ బేస్‌ల కదలికలను ట్రాక్ చేసిన వైనం
- చైనా ప్రభుత్వ అనుమతితోనే ఇది జరిగిందంటున్న నిపుణులు

# మండుతున్న ఎండలు..

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

- ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎండ ప్రచండమే... వడగాలులతో జాగ్రత్త..
- ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.5 నుంచి 4.5 డిగ్రీలు పెరిగే అవకాశం
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మంలో మరో వారంపాటు జాగ్రత్తగా ఉండాలి
- వృద్ధులు, వ్యవసాయ, శానిటరీ, నిర్మాణ రంగ కార్మికులూ అప్రమత్తంగా ఉండాలి
- చలివేంద్రాలను ప్రోత్సహించండి... పీహెచ్‌సీల్లో ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచండి
- జిల్లాల కలెక్టర్లకు సర్క్యూలర్ పంపిన విపత్తుల నిర్వహణ శాఖ





హైదరాబాద్: రోజురోజుకూ పెరుగుతున్న ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఈ వేసవి గతం కంటే భిన్నంగా ఉండే అవకాశం ఉందని, భారీ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరగొచ్చని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లను కోరింది. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దానకిశోర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సర్క్యులర్ పంపారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, మిగతా..2లో




## కాకినాడ సెజ్‌కు మరో భారీ పరిశ్రమ.. రూ.700 కోట్ల పెట్టుబడితో ప్లాంట్

- రూ.700 కోట్ల పెట్టుబడితో చెన్నై చెన్నైకి చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్లాంట్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 2000 మందికి ఉపాధి అవకాశం
- స్టీల్ ఉత్పత్తిలో వాడే మెటలర్జికల్ కోక్‌ను తయారు చేయనున్న కంపెనీ

అమరావతి: ఏపీలో పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి.



## రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం

- తెలంగాణ కుల సర్వే అధికారిక గణంకాలను విడుదల చేసిన ప్రభుత్వం
- తెలంగాణలో టాప్ 3 కులాలు ఇవే... నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం
- జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో
- ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీల జనాభా అత్యధికం

తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన మిగతా..2లో



## డీలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలి

- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం సరికాదు
- తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారు: కవిత

హైదరాబాద్: తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

## మహిళా బిల్లుతో దేశ రాజకీయాల దిశ, దశ మారతాయి

### లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

- బిల్లుపై మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి డివిజన్‌కు పట్టుబట్టిన విపక్షాలు
- ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు
- బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి




ఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం మిగతా..2లో

## మహిళా బిల్లుపై పార్లమెంట్ లో చర్చ..

### అమిత్ షా, అఖిలేశ్ ల మధ్య మాటల యుద్ధం

- 'ఉప-కోటా ' కోసం అఖిలేశ్ డిమాండ్.. కుదరదని తేల్చిచెప్పిన అమిత్ షా
- ఓబీసీ, ముస్లిం మహిళలకు సబ్-కోటా ఇవ్వాలని అఖిలేశ్ డిమాండ్
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై (నారీ శక్తి వందన్ అధినియం) పార్లమెంటులో వాడివేడి చర్చ జరిగింది. ఈ బిల్లులో ఓబీసీ, ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలన్న డిమాండ్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ చర్చలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళలకు మిగతా..2లో





## ప్రపంచ శాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

### ప్రధాని మోదీ పిలుపు


- అంతర్జాతీయ సంస్థలకు ప్రధాని మోదీ సూచన
- పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో సుస్థిర, సుదీర్ఘ శాంతి కొనసాగాలన్న మోదీ
- ఆస్ట్రియా ఛాన్సెలర్‌తో కలిసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మోదీ



## రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం

- ఇదేం రాక్షస మనస్తత్వం?: జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్
- వైసీపీ, జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్న
- తల్లిని, చెల్లిని గెంటేశారంటూ పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మిగతా..2లో



## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

- తిరుమల కొండపై ఓ మోస్తరు రద్దీ
- భక్తులతో నిండిన 18 కంపార్ట్‌మెంట్లు
- శ్రీవారిని దర్శించుకున్న 77,077 మంది భక్తులు
- హుండీ ద్వారా రూ.3.47 కోట్ల ఆదాయం



## కీలక వాణిజ్య చర్చలకు ముందు, అమెరికా ప్రతినిధితో భారత రాయబారి భేటీ

ఢిల్లీ: అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా వాషింగ్టన్‌లో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, జాతీయ భద్రతా మాజీ సలహాదారు రాబర్ట్ ఓ'బ్రియన్‌లతో భేటీ అయ్యారు. భారత్, అమెరికా మధ్య మరోసారి వాణిజ్య చర్చలు జరగనున్న తరుణంలో, ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు భారత అధికారుల బృందం అమెరికాను సందర్శించనుంది. ఈ క్రమంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశంపై జేమీసన్ గ్రీర్, వినయ్ మోహన్ క్వాత్రా చర్చించారు. "ఈరోజు ఇండియా హౌస్‌లో అంబాసిడర్ జేమీసన్ గ్రీర్, అంబాసిడర్ రాబర్ట్ ఓ'బ్రియన్‌లకు ఆతిథ్యం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాం" అని వినయ్ మోహన్ క్వాత్రా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ద్వైపాక్షిక సహకారంపై ఇరుదేశాలకు ఉన్న అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న కీలక పరిణామాలపై చర్చించామని వెల్లడించారు. వాణిజ్య చర్చల కోసం భారత బృందం వచ్చేవారం వాషింగ్టన్ వెళ్లనుంది. భారత్, అమెరికా ప్రతినిధులు ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో చర్చలు జరపనున్నారు.

## ఆధిపత్యం కోసం చూస్తే క్షిపణితో దాడి చేస్తాం
### అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

ఢిల్లీ: హర్మూజ్ జలసంధితో పాటు ఇరాన్ నౌకాశ్రయాల వద్ద పెద్ద ఎత్తున సైనికులను మోహరించిన అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక చేసింది. హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నాలు చేస్తే తమ తొలి క్షిపణికే ఆ దేశానికి చెందిన నౌకలు మునిగిపోతాయని హెచ్చరించింది. ఇరాన్‌కు వెళ్లే, ఇరాన్ నుంచి వెలుపలకు వచ్చే నౌకలను అడ్డుకుంటున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సైనిక సలహాదారు మొహ్‌సేన్ రెజాయి అమెరికాకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్‌కు ట్రంప్ రక్షణంగా ఉండాలనుకుంటున్నారని, కానీ అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పని ఇదేనా? అని ప్రశ్నించారు. జలసంధిపై ఆధిపత్యం చేయాలని చూస్తే ఇరాన్ తొలి క్షిపణి దాడి అమెరికా పైకే ఉంటుందని అన్నారు. మా క్షిపణులు కచ్చితమైన దాడులు చేసి మీ నౌకలను ధ్వంసం చేయగలవని హెచ్చరించారు. తాము దాడి చేస్తే ఆ ప్రాంతంలో ఉన్న అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని వ్యాఖ్యానించారు.

### అమెరికా స్థావరాలపై ఇరాన్ నిఘా..
## సాయం చేసిన చైనా శాటిలైట్!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇటీవల ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో అమెరికా సైనిక స్థావరాలపై నిఘా పెట్టేందుకు ఇరాన్ చైనా తయారీ శాటిలైట్‌ను ఉపయోగించుకుందని ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో వెల్లడించింది. ఈ పరిణామం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళనలకు కారణమవుతోంది. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, గతేడాది ఇరాన్ రహస్యంగా పొందిన ఈ శాటిలైట్ పేరు ౹జుజు-01దీ. దీనిని చైనాకు చెందిన 'ఎర్త్ ఐ కంపెనీ' అభివృద్ధి చేసి ప్రయోగించింది. అనంతరం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఏరోస్పేస్ విభాగానికి దీనిని అప్పగించారు. కక్ష్యలోకి విజయవంతంగా చేరిన తర్వాతే విదేశీ కొనుగోలుదారులకు ఉపగ్రహాలను బదిలీ చేసే 'ఇన్-ఆర్బిట్ డెలివరీ' అనే పద్ధతిలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా బీజింగ్‌కు చెందిన ఎంపోశాట్ అనే మరో సంస్థకు చెందిన కమర్షియల్ గ్రౌండ్ స్టేషన్ నెట్‌వర్క్‌ను కూడా ఇరాన్ వినియోగించుకునేందుకు అనుమతి లభించింది. ఈ శాటిలైట్‌ను ఉపయోగించుకుని పశ్చిమాసియాలోని కీలకమైన అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ నిఘా పెట్టింది. మార్చి 13, 14, 15 తేదీల్లో సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ చిత్రాలను ఈ శాటిలైట్ బంధించింది. అదే సమయంలో జోర్డాన్‌లోని మువాఫక్ సల్తీ ఎయిర్ బేస్, బహ్రెయిన్‌లోని అమెరికా ఐదో ఫ్లీట్ హెడ్ క్వార్టర్స్ సమీప ప్రాంతాలు, ఇరాక్‌లోని ఎర్బిల్ ఎయిర్‌పోర్ట్ వద్ద కార్యకలాపాలను కూడా ట్రాక్ చేసినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. కువైట్‌లోని క్యాంప్ బ్యూహ్రింగ్, అలీ అల్ సేలం ఎయిర్ బేస్ వంటి అమెరికా సంబంధిత స్థావరాలు కూడా దీని నిఘా నీడలోకే వచ్చాయి. "చైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ చైనా కంపెనీ ఇలాంటి ఉపగ్రహాన్ని ప్రయోగించడం అసాధ్యం. చైనా చాలా కాలంగా ఇరాన్‌కు నిఘా సమాచారంతో సాయం చేస్తోంది, అయితే ప్రభుత్వ ప్రమేయం బయటపడకుండా జాగ్రత్త పడుతోంది" అని పాశ్చాత్య దేశాలకు చెందిన ఓ మాజీ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి వ్యాఖ్యానించారు. అయితే, ఇరాన్‌కు ఎలాంటి సైనిక మద్దతు ఇవ్వడం లేదని చైనా విదేశాంగ శాఖ గత కొన్ని రోజులుగా ఖండిస్తూ వస్తోంది. చైనా చాలా కాలంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి మద్దతు ఇస్తోందని, క్షిపణుల తయారీకి ఉపయోగపడే ద్వంద్వ వినియోగ పారిశ్రామిక భాగాలను అందిస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా-ఇరాన్ బంధంపై గల్ఫ్ దేశాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రపంచ శాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

ఢిల్లీ: అంతర్జాతీయ సంస్థలు ప్రపంచశాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో సుస్థిర, సుదీర్ఘ శాంతి కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్ట్రియా ఛాన్సెలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో కలిసి ప్రధాని మోదీ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యుద్ధ క్షేత్రాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాల యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ యుద్ధం ప్రభావం ప్రజల జీవన విధానంపై పడుతోందని అన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చిమాసియా ఏదైనా సమస్య శాశ్వతంగా పరిష్కారమై, శాంతి, సుస్థిరత కావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సవాళ్లను ఎదుర్కోవడానికి సరికొత్త సంస్కరణలు చేపట్టవలసి ఉందని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను తుదముట్టించడం కూడా అవసరమని అన్నారు. ఆస్ట్రియా ఛాన్సెలర్ రాకతో దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత భారత్‌లో వాణిజ్య పెట్టుబడుల రంగంలో నూతనోత్సాహం మొదలైందని అన్నారు. భారత్-ఈయూ మధ్య కొత్త ఒప్పందాలతో సువర్ణాధ్యాయం ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ ఓ మోస్తరుగా కొనసాగుతోంది. టైమ్ స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్ డీ) టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 8 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం నాటికి, తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 18 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండి ఉన్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. (ఏప్రిల్ 15) ఒక్కరోజే 77,077 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. 27,241 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.3.47 కోట్ల ఆదాయం లభించింది.

## డీలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలి

హైదరాబాద్: తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో భాగంగా తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యాన్ని బేస్‌లైన్‌గా పరిగణించాలని, పునర్విభజన తర్వాత కూడా ఈ శాతం తగ్గకుండా చూడాలని కవిత డిమాండ్ చేశారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినప్పటికీ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రాతినిధ్యం తగ్గితే అది ప్రాంతీయ అసమానతలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై కవిత అసహనం వ్యక్తం చేశారు. మహిళా బిల్లును ఓబీసీ రిజర్వేషన్లతో ముడిపెట్టాలని, 33 శాతం కోటాలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పిస్తేనే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తే వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు.

## రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రానికి మంచి చేసే కంపెనీలు వస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గమని, ఇది సైకోయిజం తప్ప మరొకటి కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. దేశ రక్షణకు ఉపయోగపడే అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తుంటే స్వాగతించాల్సింది పోయి, తరిమేస్తామనడం ఎలాంటి మనస్తత్వమని లోకేశ్ ప్రశ్నించారు. ఈ కంపెనీ ద్వారా మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తాయంటే ఆనందించకుండా అడ్డుకుంటాననడం రాక్షస మనస్తత్వమే అవుతుందని అన్నారు. ఇదే క్రమంలో ఆయన జగన్‌పై పరోక్షంగా వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. "తల్లిని తరిమేశారు, చెల్లిని గెంటేశారు. దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసంతో రప్పా రప్పా నరుకుతాం, అమరావతిని మార్చేస్తాం, కట్టినవన్నీ కూల్చేస్తాం, కంపెనీలన్నీ వెళ్లగొడతాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్ మోహన్ రెడ్డి గారూ!" అని తన పోస్టులో లోకేశ్ నిలదీశారు. ప్రతిపక్షం తీరును ఆయన 'సైకోయిజం'గా అభివర్ణించారు.

## మండుతున్న ఎండలు..

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, వేడిగాలులు అధికమవుతాయని ఈ సర్క్యులర్‌లో హెచ్చరించారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో మరో వారంపాటు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతలు 4144 డిగ్రీల వరకు నమోదవుతాయని, సాధారణం కంటే 1.5 నుంచి 4.5 డిగ్రీలు పెరిగే అవకాశముందన్నారు. రాత్రుళ్లు కూడా వేడి తగ్గకపోవచ్చని, అందువల్ల వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, వ్యవసాయ, నిర్మాణ, శానిటరీ, రవాణా రంగాల కార్మికులు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదలు, వన్యప్రాణులు, పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను కూడా వివరించారు.

ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, మాల్స్, బస్టాండులు, పబ్లిక్ భవనాల్లో కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయించాలని, ఎన్జీవోలు ఇతర సంస్థల ద్వారా చలివేంద్రాలను ప్రోత్సహించి వాటిలో మంచినీటితోపాటు మజ్జిగ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీల్లో ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని చెప్పారు. ఎండలు, వేడి గురించి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోజూ జిల్లాల వారీ పరిస్థితులపై తమకు నివేదికలు పంపాలని పేర్కొన్నారు.

వడదెబ్బ బాధితులకు చికిత్స: మంత్రి రాజనర్సింహ

' రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందేలా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో



ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వేసవి పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల్లో అవుట్‌పేషెంట్లు, ఇన్‌పేషెంట్లు, వారి సహాయకులకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ జాగ్రత్తలు ముఖ్యం..

' ప్రజలు ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లకుండా ఉండాలని, తరచూ నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలన్నారు. తేలికపాటి దుస్తులు ధరించడం, తలకు కవర్ ఉపయోగించడం ద్వారా ఎండ తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచించారు. వడదెబ్బ లక్షణాలపై కూడా వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు. శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరగడం, తల తిరగడం, వాంతులు, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందాలని ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

మండుతున్న ఎండలు.. తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

ఎండాకాలంలో అప్రమత్తంగా.. ఈ జాగ్రత్తలు పాటించండి

మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది.

### నారీశక్తి అనేది నినాదం కాదు
## మన నాగరికతకు బలం

మొదటి పేజి తరువాయి

పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్న పవన్ కల్యాణ్, "2019 ఎన్నికల్లో మేము వాగ్దానం చేసినట్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల మా నిబద్ధత, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యంపై మాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు. మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబాలను తీర్చిదిద్దడం నుంచి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం వరకు వారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. "మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుంది. ఇది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదు, వారికి న్యాయంగా చెందాల్సిన వాటిని తిరిగి ఇవ్వడం. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలంగా నిలుస్తుంది. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. సైప్రస్‌లో జరిగిన ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు సవాల్ చేసే హక్కును పొందిన తొలి భారతీయ మహిళగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించడాన్ని ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్ నుంచి ఒలింపిక్స్‌లో పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ వరకు ఎందరో మహిళలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి వారి సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం తోడైనప్పుడు, మహిళలు నాయకత్వం వహిస్తారు, రాణిస్తారు, దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఈ విజయాలన్నీ నిరూపిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం

తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేకు సంబంధించిన అధికారిక గణాంకాలను విడుదల చేసింది. ఈ సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతులు (బీసీలు) 56.36 శాతంతో అతిపెద్ద సామాజిక వర్గంగా నిలిచారు. జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలోనే ఆదర్శవంతంగా, అత్యంత పారదర్శకంగా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేశామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ భారీ కసరత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.03 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేశారు. ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో వివరాలను సేకరించారు. ఈ సర్వేలో భాగంగా మొత్తం 1,12,36,849 కుటుంబాలను సర్వే బృందాలు సందర్శించి, 3,55,50,759 మంది జనాభా వివరాలను నమోదు చేసినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో తెలిపింది.

సామాజిక వర్గాల వారీగా జనాభా వాటా

సర్వే ఫలితాల ప్రకారం, రాష్ట్ర జనాభాలో బీసీల తర్వాత షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు) 17.42 శాతం, అగ్రవర్ణాలు (ఓసీలు) 15.79 శాతం, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) 10.43 శాతం చొప్పున ఉన్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 4 శాతం మంది ప్రజలు తమకు ఎలాంటి కులం లేదని (చీశీ ఝుర్వ) తమ డిక్లరేషన్‌లో పేర్కొనడం గమనార్హం.

కులాల వారీగా ప్రధాన వర్గాలు

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులాల జాబితాను పరిశీలిస్తే, 36.58 లక్షల మందితో (10.3 శాతం) మాదిగ సామాజిక వర్గం మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత 27.96 లక్షల మందితో (7.9 శాతం) షేక్ ముస్లింలు రెండో స్థానంలో, 26.39 లక్షల జనాభాతో (7.4 శాతం) ముదిరాజ్ సామాజిక వర్గం మూడో స్థానంలో ఉన్నాయి. ఓసీ వర్గాల్లో: రెడ్డి సామాజిక వర్గం 4.8 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో కోమటి (1.4 శాతం), కమ్మ (1.0 శాతం), బ్రాహ్మణ (0.9 శాతం), కాపు/నాయుడు (0.7 శాతం), వెలమ (0.4 శాతం) ఉన్నారు.

బీసీ వర్గాల్లో: షేక్ ముస్లింలు (7.9 శాతం) అత్యధిక జనాభాతో ముందుండగా, ముదిరాజ్ (7.4 శాతం), యాదవ (5.7 శాతం), గౌడ్ (4.6 శాతం), మున్నూరుకాపు (3.9 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు.

ఎస్సీ వర్గాల్లో: మాదిగ (10.3 శాతం) సామాజిక వర్గం అత్యధిక జనాభా కలిగి ఉండగా, మాల (4.1 శాతం), బేడా (0.5 శాతం), మాల సేల్ (0.5 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఎస్టీ వర్గాల్లో: లంబాడీలు 6.8 శాతం జనాభాతో అగ్రస్థానంలో నిలిచారు. కోయ (1.2 శాతం), గోండ్ (1.1 శాతం), ఎరుకుల (0.5 శాతం) వారి తర్వాత ఉన్నారు.

ఈ సర్వే ద్వారా వెల్లడైన గణంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల రూపకల్పన, రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### మహిళా బిల్లుతో దేశ రాజకీయాల
## దిశ, దశ మారతాయి

మొదటి పేజి తరువాయి

దేశానికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కీలక బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్... రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, పార్టీలు ఈ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో మహిళా రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన వారికి మహిళా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు.

## మహిళా బిల్లుపై పార్లమెంట్ లో చర్చ..

మహిళల కు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లలో వెనుకబడిన వర్గాలు (ఓబీసీ), ముస్లిం మహిళలకు ప్రత్యేకంగా ఉప-కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అఖిలేశ్ డిమాండ్‌పై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. భారత రాజ్యాంగం ప్రకారం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అసాధ్యమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఇలాంటి డిమాండ్లు చేస్తున్నాయని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధమని ప్రభుత్వం తరఫున ఆయన గట్టిగా వాదించారు. ఈ బిల్లును వెంటనే అమలు చేయకుండా జనాభా గణన (సెన్సస్), నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమలు చేస్తామని చెప్పడంపైనా విపక్షాలు అభ్యంతరం తెలిపాయి. ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని అఖిలేశ్ యాదవ్‌తో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం కాగా, ఓబీసీ, ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడమే ప్రస్తుత వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

## కాకినాడ సెజ్‌కు మరో భారీ పరిశ్రమ.. రూ.700 కోట్ల పెట్టుబడితో ప్లాంట్

అమరావతి: ఏపీలో పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పరిశ్రమలను నెలకొల్పే దిశగా చేపడుతున్న చర్యలు ఫలిస్తున్నాయి. తాజాగా కాకినాడ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) పరిధిలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. చెన్నైకి చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్ల పెట్టుబడితో ఇక్కడ పరిశ్రమను స్థాపించనుంది. ఈ మేరకు గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, కాకినాడ సెజ్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. గ్రీన్ కోక్ ఎనర్జీ ఎండీ నటరాజన్, సెజ్ ఎండీ, సీఈవో రామ్‌రెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ పరిశ్రమ ద్వారా స్టీల్ ఉత్పత్తిలో కీలకమైన మెటలర్జికల్ కోక్‌ను తయారు చేస్తారు. కాకినాడ సెజ్‌లోని ఏవీ నగరం సమీపంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ప్రత్యక్షంగా, మరో వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తద్వారా కాకినాడ జిల్లాలోని తొండంగి, ఉప్పాడ మండలాల పరిధిలో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఇటీవలే అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడం దీనికి నిదర్శనం. ఇప్పుడు కాకినాడ సెజ్‌లో మరో కీలక పరిశ్రమ రావడం పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తోంది. ఇప్పటికే కాకినాడ సెజ్‌లో అరబిందో ఫార్మాకు చెందిన లైఫియస్, క్యూలే, పోర్టు పరిశ్రమలు ఉన్నాయి. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రూ.2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన లైఫియస్ ఫార్మా పరిశ్రమ ప్రారంభమైంది. ఇప్పుడు గ్రీన్ కోక్ ఎనర్జీ రాకతో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుంది. సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తూ, మరిన్ని కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయని ప్రభుత్వ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## పిఠాపురానికి 'సెలక్షన్ గ్రేడ్' హోదా..
### పవన్ చొరవతో కీలక నిర్ణయం

అమరావతి: డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పిఠాపురం మున్సిపాలిటీని సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ హోదా పెంపుతో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం కానుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలుస్తోంది. పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్, ప్రత్యేక అధికారి పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించింది. 2021 నుంచి 2025 వరకు మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాల రికార్డులను సమీక్షించిన అనంతరం, సెలక్షన్ గ్రేడ్‌కు అర్హత ఉందని నిర్ధారించి ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా రూ.8 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీలకు సెలక్షన్ గ్రేడ్ హోదా కల్పిస్తారు. ఈ హోదా పెంపుతో పిఠాపురం అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఇకపై గ్రూప్-1 స్థాయి అధికారి కమిషనర్‌గా బాధ్యతలు చేపడతారు. మున్సిపాలిటీలో ఉద్యోగుల సంఖ్య పెరగడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక నిధులు భారీగా అందనున్నాయి. తద్వారా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. 1957లో మున్సిపాలిటీగా ఏర్పడిన పిఠాపురం, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పాదగయ క్షేత్రం, కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా దేవి శక్తిపీఠం, శ్రీపాద వల్లభుల ఆలయాలకు దేశవ్యాప్తంగా భక్తులు వస్తుంటారు. పెరిగిన జనాభా, భక్తుల రద్దీతో మున్సిపాలిటీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఇటీవల కాలంలో పిఠాపురం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే 'పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ' (పీఏడీఏ)ని ఏర్పాటు చేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్' పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ.37.25 కోట్లు మంజూరు చేయడం గమనార్హం. ఇప్పుడు మున్సిపాలిటీ హోదా పెంపుతో అభివృద్ధి మరింత ఊపందుకోనుంది.

### డీలిమిటేషన్ తో నష్టం ఉండదు...
## మీకు బ్లాంక్ చెక్ ఇస్తున్నా: లోక్ సభలో ప్రధాని మోదీ

ఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల అమలుకు ముందు చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో ఎలాంటి వివక్షకు, అన్యాయానికి తావుండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విషయంలో తాను "గ్యారెంటీ", "ప్రామిస్" వంటి పదాలను ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నానని, ఉత్తర, దక్షిణ రాష్ట్రాలనే తేడా లేకుండా ఈ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. లోక్‌సభలో 'రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026'పై జరిగిన చర్చలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని పిలుపునిచ్చారు. "ఈ బిల్లు ఘనతను మీరే తీసుకోండి. మీకు నచ్చిన వారి ఫొటోలతో నేను ప్రకటనలు ఇవ్వడానికైనా సిద్ధం. ఈ విషయంలో మీకు 'బ్లాంక్ చెక్' ఇస్తున్నా" అని విపక్షాలను ఉద్దేశించి అన్నారు. ఈ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చే శక్తిమంతమైనదని ప్రధాని అభిప్రాయపడ్డారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు విధాన నిర్ణయాల్లో పాలుపంచుకోవడం ద్వారా 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. 2023లోనే 'నారీ శక్తి వందన్ అధినియం'ను ఏకాభిప్రాయంతో ఆమోదించామని గుర్తుచేశారు. "2029 నాటికి మహిళా కోటాను అమలు చేయడంలో విఫలమైతే, మన చిత్తశుద్ధిని మహిళలు నమ్మరు. దశాబ్దాలుగా వారికి నిరాకరించిన హక్కులను అందించే గొప్ప అవకాశం ఇప్పుడు మనకు లభించింది" అని మోదీ అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి పట్టణ స్థానిక సంస్థల వరకు ఇప్పటికే వేల సంఖ్యలో మహిళలు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ఇప్పుడు వారిని జాతీయ స్థాయిలో విధాన నిర్ణయాల్లో భాగస్వాములను చేయాల్సిన సమయం వచ్చిందని ప్రధాని తెలిపారు. అంతకుముందు, ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని లోక్‌సభ ఆమోదించింది. విపక్షాలు రికార్డెడ్ ఓటింగ్ కోసం పట్టుబట్టడంతో, డివిజన్ ప్రక్రియ ద్వారా దీనికి ఆమోదం లభించింది.

## రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

ఢిల్లీ: డీలిమిటేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని, ఆయన చెబుతున్నది విని తెలంగాణ ప్రజలు కూడా నవ్వుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అన్నారు. రాష్ట్రాల జీఎస్‌డీపీ ఆధారంగా లోక్ సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. సీట్ల పెంపునకు, జీఎస్‌డీపీ ముడిపెట్టాలన్న తెలంగాణ సీఎం సలహా అత్యంత మూర్ఖంగా ఉందని అన్నారు. అసలు ఆయనకు ఆ సలహా ఎవరిచ్చారో కానీ అందరూ నవ్వుతున్నారని చురక అంటించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విపక్ష పార్టీలు, దక్షిణాది పార్టీల వ్యాఖ్యలను సూర్య తప్పుబట్టారు. డీలిమిటేషన్‌పై విపక్షాల వాదన అర్థరహితంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయం అనేది ప్రతి సంవత్సరం మారుతుందని తెలిపారు. దానిని డీలిమిటేషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆదాయం ప్రకారం ఓట్లు లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వవలసి వస్తుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లును పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడానికే చూస్తున్నాయని అన్నారు. డీలిమిటేషన్‌ను సాకుగా చూపి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా అమలు చేద్దామంటే విపక్షాలు యూటర్న్ తీసుకుంటున్నాయని అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**తాగునీటి సమస్యలపై పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, (నేటి శుభోదయం),జూలూరుపాడు మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, అనంతరం కరివారిగూడెం గ్రామంలో తాగునీటి పరిస్థితిని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మిషన్, తూకం యంత్రాలు, గ్రేడింగ్ యంత్రాలు తదితర సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, కొనుగోలు ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కొనుగోలు వివరాలు, ప్రస్తుత సీజన్ అంచనాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల నిల్వలపై సమాచారం సేకరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా తక్షణమే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, పారదర్శకత పాటించాలని ఆదేశించారు.అనంతరం కరివారిగూడెం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన కలెక్టర్, తాగునీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. వేసవి కాలం మొత్తం తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నికలు



గజ్వేల్, 16 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ఆయా పదవులకు పలువురు పోటీ పడగా, బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించిన పోలింగ్‌లో గుంటుక రవి భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా విజయం సాధించారు. అధ్యక్షుడుగా గుంటుక రవి, ఉపాధ్యక్షులుగా షీర్ల కనకయ్య, చంద్రంలు, ప్రధాన కార్యదర్శి పేర్క రాము, కోశాధికారి భాగమొల్ల నర్సింలు, ప్రధాన సలహాదారులుగా మల్లేశం, క్యాసరం చంద్రం లు, గౌరవ అధ్యక్షులుగా గాలెంక నర్సింలు, రొడ్డ బాల్ దుర్గయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ తమ



గెలుపుకు సహకరించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరి సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యత అని, కార్మికులకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యజమానులతో మాట్లాడి పనికి తగ్గ న్యాయమైన కూలీ లభించేలా చూస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు, యూనియన్ సభ్యులు, మద్దతుదారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సూరారం రాజు, శ్రీరామ్ రాజు, నర్సి మల్లేశం, గుడారి శ్రీను, తలారి నర్సింలు, కొనాపూర్ రమేష్, వెంకటయ్య తో పాటు గజ్వేల్ మండల తాపీ మరియు, సెంట్రిగ్ కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.


## అయిత సత్యనారాయణ ను పరామర్శించిన నంగునూరి సత్యనారాయణ



గజ్వేల్, 16 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మాతృమూర్తి కీర్తిశేషులు అయిత నాగమణి దశదిన ఖర్మ కార్యక్రమం గురువారం అయిత సత్యనారాయణ స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ కీర్తిశేషులు అయిత నాగమణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి, అయిత సత్యనారాయణను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తోట బిక్షపతి, డాక్టర్ మల్లయ్య, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ల సభ్యులకు

**జిల్లాలో కీలక పదవులు, మనస్ఫూర్తిగా సేవలు అందించాలి.డాక్టర్ కాపా మురళీకృష్ణ**



వైరా నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ సభ్యులు లకు 2026-27గాను వీడిజి 1గా నియమితులైన గవర్నర్ ఎలక్ట్ కె వి ప్రసాద్ నల్లగొండలో జరిగిన కన్వెన్షన్ లో క్యాబినెట్ జిల్లాపదవులను ప్రకటించారు. వైరా లయన్స్ క్లబ్బులకు కీలక పదవులు రావడం పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ హర్షం ప్రకటించారు సమాజంలో సేవలందించే వారిని గుర్తించి జిల్లా బాధ్యతలు అప్పగించారని అన్నారు. పదవులు అలంకారప్రాయం కాకుండా మనస్ఫూర్తిగా సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు .డిస్ట్రిక్ట్ జిఈ టి కోఆర్డినేటర్ గా పీఎంజేఫ్ లయన్ఉంద్రు శ్యాం బాబు జిల్లా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ గా పీఎంజేఫ్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు రీజన్ చైర్ పర్సన్ గా నూకలశ్రీని వాసురావు ( వాసు ) జోన్ చైర్మన్ గా లయన్ తోటకూర శ్రీకాంత్ జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ లయన్ ఎం జె ఎఫ్ పెనుగొండ ఉపేందర్ రావు డిస్టిక్ ఉమెన్స్ ఎఫ్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ గా ఎంజేఫ్ లయన్ వరలక్ష్మీ ఉంద్రు మైక్రో క్యాబినెట్ మెంబర్ గా చింతోజు నాగేశ్వరరావు జిల్లా కోఆర్డినేటర్లుగా నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తివై బుచ్చి రామారావు మాదినేని సునీత డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి చింత నిప్పు వెంకటయ్య వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ జాల పుల్లారావు కొమ్మినేని శివప్రసాద్ కొమ్మినేని భారతి లు నియమించారు జిల్లాలో కీలక పదవులు లభించడం పట్ల ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ రీజన్ రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ట్రెజరర్ గద్దె నీరజ లయన్ మిట్టపల్లి సత్యంబాబు ఏపూరి రాజారావు పులి క్రిష్ణార్జునరావు పదిమల పుష్పలత కొల్లా రాంబాబు నంబూరి రామారావు నంబూరు శ్రీనివాసరావు జాల పుల్లారావు కిషన్ ఉయ్యూరి రామకృష్ణ కన్యదారి హనుమాయమ్మ మాదినేని ప్రసాద్ రావు రంగా సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ రాయపూడి వెంకటేష్ నాళ్ల నాగేశ్వరరావు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి షేక్ లాల అహ్మద్ తదితరులు హర్షం ప్రకటించారు





# ప్రతి గ్రామ పంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, (నేటి శుభోదయ),ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలంలో రహదారుల భద్రత అర్రైవ్ అ లైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళ సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి లో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా పాటించేలా పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యను మధ్యలో ఆపివేసిన (డ్రాప్ అవుట్) విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్చే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం మోడల్ గ్రామ పంచాయతీలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినూత్న ఆలోచనలతో ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజా ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షితమైన మంచినీటి సరఫరా కల్పించే దిశగా మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి , అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు..

# పేమెంట్ కోట సీఎం రేవంత్ రెడ్డి..

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం..**

**పేదల ఇల్లు కూలగొట్టటమే కాంగ్రెస్ పతనానికి నాంది.. పువ్వాడ అజయ్ కుమార్**



వైరా నేటి శుభోదయ: వైరా టౌన్.. పేమెంట్ కోటలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటూ వచ్చానని ప్రగల్భాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం లో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని విమర్శించారు బుధవారం వైరాలోని బి ఆర్ ఎస్ నాయకులు కట్టా నాగేశ్వరావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియజేయాలని అన్నారు ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 820 మందికి కేవలం 310 ఇల్లు మాత్రమే కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు 33% మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి వాటి కనుగుణంగా బి ఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జినే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా ప్రశ్నించారు సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్. ఖమ్మం బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు కట్టా కృష్ణార్జునరావ్ వనమా విశ్వేశ్వరరావు బి ఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణల వెంకటేశ్వరావు అప్పం సురేష్ వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి మాదినేని సునీత దుర్గాప్రసాద్ దొంతబోయిన వెంకటేశ్వరరావు కామినేని శ్రీనివాసరావు పోట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగిలేటి.

**--మంత్రి రాకతో గార్ల ఒడ్డు లో సందడి.**



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య లాలు నాయక్, గార్లడ్ గ్రామ సర్పంచ్ భూక్య నర్సి దంపతుల కుమారుడు చందులాల్- సక్కుబాయి వివాహ మహోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూక్యా లాల్ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా లాలు నాయక్ దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. మంత్రి రాకతో గార్ల ఒడ్డు లో సందడి నెలకొంది. అందరిని ఆప్యాయంగా మంత్రి పలకరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మజీద్ ఖాన్, వరప్రసాదరావు, శెట్టిపల్లి నరేష్, మానుకొండ శ్రీను, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## నర్కుడ గ్రామం ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**:గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**



రాజేంద్ర నగర్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేసి శంషాబాద్ మండలంలోని మొదటి స్థానంలో నిలపడం ఖాయమని గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.గురువారంశంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనా-ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నర్కుడ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని,ప్రతి కాలనీకి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు,మాజీ ఎంపీటీసీలు అశోక్,శ్రీనివాస్,వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,చౌట రాజు,లింగం నవీన్,బుర్కుంటా నగేష్,పర్వతం వినోద్,రక్షిత్,గణేష్,శ్రీకాంత్ గౌడ్,నాయకులు నీరటి కృష్ణ,గుండాల విశ్వనాథ్,టి కుమార్ గౌడ్,ప్రభు,మల్లేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**జిల్లా పంచాయతీ అధికారి తేజావత్ రాంబాబు,**


**ఇరిగేషన్ శాఖ స్పెషల్ ఆఫీసర్ బాబురావు**




వైరా నేటి శుభోదయ: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రతి అర్హులైనలబ్ధిదారులకుచేరవేయడమే మండల అధికారుల ప్రధాన లక్ష్యమని జిల్లా పంచాయతీ అధికారి తేజావత్ రాంబాబు,ఇరిగేషన్ శాఖ స్పెషల్ ఆఫీసర్ బాబురావుఅన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం వైరాలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు.తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రజల విజ్ఞప్తులను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాలని సూచించారు.ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపులో ప్రభుత్వ సహకారం కీలకమని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ బాబు, ఏ సి పి సారంగపాణి, ఎం వి ఐ వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మంజు ఖాన్, ఎంఈఓ వెంకటేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ రాకేష్, వైద్య అధికారులు హర్ష, ఐబి, ఆర్ అండ్ బి, తో పాటు మండలాధికారులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ముందుకు మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి

**ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**



(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం లోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్ యాదయ్య హాజరయ్యారు.సమస్త సర్పంచులు,మండల ప్రత్యేక అధికారి,మండల నోడల్ అధికారి,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శులు,మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.సామాజిక అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ పి.శైలజ రెడ్డి మాట్లాడుతూ,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేస్తే మహేశ్వరం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దవచ్చని పిలుపునిచ్చారు.

# నిరుద్యోగులకు 73 ఉద్యోగాలకు జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, (నేటి శుభోదయ),జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో 18 ఏప్రిల్ శనివారం చుంచుపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం రామాలయం ఎదురు బాబు క్యాంపు నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు 20 సంవత్సరాలు నుండి 34 సంవత్సరాల మధ్య యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి 30 ఉద్యోగ అవకాశాలు; భారత్ హుండాయ్ అర్కా కార్ షోరూమ్ నుండి 43 ఉద్యోగ అవకాశాలు కలవు. కావున జిల్లాలో నిరుద్యోగ యువతి యువకులు ఎనీ గ్రాడియట్ బీటెక్ డిప్లమో ఐటిఐ చేసిన నిరుద్యోగి యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శనివారం ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ జిరాక్సతో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియజేసినారు.

# వికారాబాద్ 22వ వార్డులో నాలుగో బోర్ విజయవంతం

## 'అపర భగీరథుడు'గా లంక లక్ష్మీకాంత్ రెడ్డికి ప్రశంసలు,





వికారాబాద్ 16 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలోని 22వ వార్డులో ప్రజలకు తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి చేపట్టిన చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. ఇప్పటికే మూడు బోర్లు వేయించి ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని అందించిన ఆయన, తాజాగా నాలుగో బోర్ కూడా వేయించి విజయవంతంగా నీరు పొంగిపొర్లేలా చేశారు.నాలుగో బోర్‌లో కూడా పుష్కలంగా నీరు రావడంతో వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా పనులు పూర్తి చేయడం లంక లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వానికి నిదర్శనమని వార్డు ప్రజలు పేర్కొన్నారు.తాగునీటి కోసం నిరంతరం కృషి చేసి నాలుగు బోర్లు విజయవంతంగా పూర్తి చేయడం వల్ల ఆయనను "22వ వార్డు అపర భగీరథుడు"గా కొనియాడుతున్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆయనకు వార్డు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, బండ శ్రీకాంత్ రెడ్డి, బండ హర్ష వర్ధన్ రెడ్డి, సయ్యద్ సల్మాన్ పాల్గొన్నారు

# అనాథ పిల్లలతో జన్మదిన వేడుకలు నిర్వహించిన వై పవన్ కుమార్




మల్కాజిగిరి, ఏప్రిల్ 16:సామాజిక బాధ్యతను చాటుతూ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కుమారుడు వై. పవన్ కుమార్ తన జన్మదినాన్ని అనాథ పిల్లలతో కలిసి ప్రత్యేకంగా జరుపుకున్నారు. పివిఎన్ కాలనీలోని ఫ్యూచర్ ఫౌండేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం అక్కడి పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశాంత్ కుమార్, ప్రేమలత, సాయిచరణ్, సందీప్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగుతూ, పిల్లల్లో ఆనందాన్ని నింపింది.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### - భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు కట్టుదిట్టం : వైరా ఏసిపి సారంగపాణి



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. గురువారం జరిగిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదల్లో మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. హెల్మెట్లు, సీట్ బెల్టులు వాడటం యొక్క ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి

### కౌలు రైతుల నుంచి మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### - రైస్ మిల్లులు కేటాయింపులు చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### - గన్ని సంచులు సరఫరా చేయాలి

### కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలకు ముగ్గురు మంత్రులు భాధ్యత వహించాలి

### - తెలంగాణ రైతు సంఘం నేతలు నున్నా, బొంతు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేసి పంట అమ్ముటకు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ నిర్వహించిన మీడియా సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 17 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు బుధవారం వరకు నాలుగు కొనుగోలు కేంద్రాల్లో ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదు అన్నారు, కొన్ని కొనుగోలు కేంద్రాలకు మార్క్ ఫెడ్ ఐడి నెంబర్ కూడా క్రియేట్ చేయలేదు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు లేదు, వైరా నియోజకవర్గంలో ఒకటి ప్రారంభం చేసిన అధికారులు రెండోవ సెంటర్ కు ఐడి నెంబర్ ఇవ్వలేదు అని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1982 మంది రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగింది అని రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది అని ఎనిమిది లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని మొత్తం పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి అని అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు. భూ పట్టాదారు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి వేలిముద్రలు బయోమెట్రిక్ చేయాలని ప్రభుత్వం నిబంధన వల్ల భూ యజమానులు ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాల్లో ఉండటం వల్ల పంట అమ్ముకోలేని పరిస్థితి ఉందని, కొందరి వేలిముద్రలు బయోమెట్రిక్ తీసుకోవడం లేదు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన మిల్లులు ఎలాట్ లేకపోవడం, మిల్లర్లు ధాన్యం దిగుమతి కి అంగీకారం లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు కూడా జరగడం లేదని అన్నారు. రైతులకు అవసరమైన గన్ని సంచులు సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లాలో మొక్కజొన్న, వరి సాగు దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి రెవెన్యూ గ్రామంలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు

### ఇన్స్పెక్టర్ కరుణాకర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ నాలుగోవ రోజు కార్యక్రమంలో భగంగా ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమం టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వాహనాల డ్రైవర్లకు,పోలీస్ సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

### మహిళా నేత దోనేపూడి రమాదేవి..



మియాపూర్ నేటి శుభోదయ .. :చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్,ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రిన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్, బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉమెన్ ఎంటర్ప్రిన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమె అన్నారు. పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా ఖ్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండం గా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లు కి మద్దతు తెలపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కొండాపూర్ వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ గుండ్ల శంకర్ కు దళితరత్న అవార్డు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. ఈ నెల 14 వ తేదీన రవీంద్ర భారతి లోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు కో చైర్మెన్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజున కొండాపూర్ వాటర్ వర్క్స్ లో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఉద్యోగి గుండ్ల శంకర్ కు దళితరత్న అవార్డు పురస్కారం ను అందుకున్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కో చైర్మెన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లి బిల్లీ మహేందర్ లు గుండ్ల శంకర్ అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారికి మెమెంటోను అందజేశారు. చేస్తున్న వృత్తిలో లో కూడా సేవాభావం తో పని చేస్తున్న శంకర్ ను పలువురు ప్రముఖులు ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు జి. చెన్నయ్య పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండ్ల శంకర్ మాట్లాడుతూ నేను విధులు నిర్వహిస్తున్న వాటర్ వర్క్స్ లో కూడా ప్రజలకి అతిముఖ్యం అయిన నీటిసరఫరా లో కూడా సేవాభావంతో పనిచేశానని దానికి ఈ దళితరత్న అవార్డు పురస్కారం ను అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ పెద్దలకి, నా వృత్తిలో నాకు ఈ అవార్డు పురస్కారం రావడానికి సహకారం అందించిన వాటర్ వర్క్స్ అధికారులకి, సిబ్బంది ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# వాజ్‌పాయ్ నగర్ అండర్ బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే మర్రి



నేరెడ్ మెట్, మల్కాజిగిరి, ఏప్రిల్ 16:మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని వాజ్‌పాయ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌ను కోరారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఔటర్ రీజినల్ రింగ్ రోడ్ పరిధిలోని రహదారులను జిహెచ్ఎంసికి బదిలీ చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా వాజ్‌పాయ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ఇప్పటికే రైల్వే బోర్డు అనుమతి లభించినప్పటికీ, పనులు ప్రారంభంలోనే నిలిచిపోయినట్లు వివరించారు.ఈ ప్రాజెక్టును ప్రత్యేక అంశంగా పరిగణించి, రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలోనే పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.దీనిపై స్పందించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సమస్యను సానుకూలంగా పరిగణిస్తూ, వెంటనే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పనులు వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల సాధనకై 17న జరిగే నిరసనను సమాచారాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు అందజేత

### : జేఏసీ నాయకులు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ,తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్,డిఆర్ఓ సంగీత ద్వారా జిల్లా కలెక్టర్ కు సమాచార పత్రం సమర్పించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ అధికారుల,ఉపాధ్యాయుల, కార్మికుల,పెన్షనర్స్(టీజీఈ జాక్) యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా ఈ నెల 17వ తారీకు మధ్యాహ్నం భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు మండల కార్యాలయాలలో,డివిజన్ కార్యాలయాలలో,జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిశీలించి,వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించడం అయినది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీజీఈ జెఎసి భాగస్వామ్య సంఘాలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో రాకేష్,అలివేలు,సైదమ్మ, నాగు,విజయ,సరస్వతమ్మ,జి చంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోడాల సుబ్బు పుట్టినరోజు వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 16, 2026.:కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ రంగా విగ్రహం వద్ద సోడాల సుబ్బు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అతిథులు మాట్లాడుతూ నిరంతర శ్రమ జీవి, మంచి మనసున్న మనిషి, స్వయంకృషి తో ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచిన సోడాల సుబ్బు నేటి యువతకు ఆదర్శం అన్నారు వారికి తలపాగా పెట్టి, శాలువా కప్పి, పూలదండలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాపు సంఘం అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్, గంధం కర్ణాకర్ నాయుడు,పి ఆర్ నాయుడు, లడ్డు,సాయి, నాని, గోపాల్ భార్గవ్,సత్యబాబు,బాబి, మురళీకృష్ణ,సునీల్, పండు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## మానూర్ మండలంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంమనుర్ మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నారాయణఖేడ్ టీఎన్‌జీఓ యూనిట్ జనరల్ సెక్రటరీ మిస్కిన్ అధ్యక్షతన, తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ జిల్లా ఫోరం జనరల్ సెక్రటరీ జె.రాజు ఆధ్వర్యంలో, జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బాలు, పబ్లిసిటీ సెక్రటరీ సుభాష్ మరియు పలువురు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జె.రాజు పర్యవేక్షణలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నర్ముల సంతోష్, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా చి. సంతోష్, కోశాధికారిగా ఎం.సంగీత, జాయింట్ సెక్రటరీగా బి.కళావతి, స్పోర్ట్స్ సెక్రటరీగా నాందేవ్‌ను ఎన్నుకోగా, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నరేష్ చారి, శ్రీను రాథోడ్, రాజ్ కుమార్, గణపతి ఎంపికయ్యారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ చేతుల మీదుగా టీపీఎస్సీఎఫ్-2026 డైరీ మరియు టీపీఎస్‌డీఎఫ్ సంగారెడ్డి జిల్లా టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఎం.హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన:రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):షెడ్యూల్ కులాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఉన్నత విద్యను అందించడానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.గురువారం రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ సరూర్నగర్ లోని వీ.ఎం.హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రికి పాఠశాలలోని ఎన్సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు.పాఠశాలలోని క్రీడా ప్రాంగణం నందు క్రికెట్ కోర్టును మంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఈ పాఠశాలలోని ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఉండడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు.ఈ పాఠశాల విద్యార్థులు విద్యారంగం లోను,క్రీడా రంగంలోను మంచి ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో అభినందనలు పొందడం చాలా



సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో మంత్రి ముఖాముఖిగా మాట్లాడి విద్యాపరమైన విషయలలో ఉపాధ్యాయుల పనితీరును, అందుతున్న వసతులను తెలుసుకోవడం



జరిగింది.పాఠశాల తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, లైబ్రరీ సందర్శించడం జరిగింది. వీ.ఏం.హోమ్ విద్యార్థినీ, విద్యార్థినిలతో కలిసి సంహ పంక్తి భోజనం చేయడం జరిగింది.బోజనం పట్ల,మెనూ పట్ల మంత్రి సంతృప్తి చెందారు. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి సంబందించిన సమస్యలను మంత్రికి వివరించగా సమస్యల పట్ల మంత్రి సానుకలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఏం.హోమ్ పాఠశాల కార్యదర్శి/డిడి సోషల్ వెల్ఫేర్ జే రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ సి నరసింహారెడ్డి,పాఠశాల సూపరింటడెంట్ లక్ష్మీపార్వతి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బృందావన్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**ఇటీవల కాలంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బృందావనం బ్రిడ్జి మలుపు ప్రదేశాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆర్ అండ్ బి అధికారులు,సంభంధిత పోలీస్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. బృందావన్ బ్రిడ్జి టర్నింగ్ పాయింట్ వద్ద భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నందున, అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు. కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా, ఖమ్మం నుండి



కొత్తగూడెం వైపుగా ప్రయాణించే వాహనదారులు ఇట్టి మూల మలుపు వద్ద తమ వాహనాల వేగాన్ని తగ్గించుకునే విధంగా చర్యలు చేపడతామని అక్కడ ఉన్న అధికారులు ఎస్పీ కి వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

# పేమెంట్ కోట సీఎం రేవంత్ రెడ్డి

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం**
**- పేదల ఇల్లు కూలగొట్టటమే కాంగ్రెస్ పతనానికి నాంది : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**
**- 19న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి**



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: పేమెంట్ కోటలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటూ వచ్చానని ప్రగల్భాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. బుధవారం వైరాలోని స్థానిక కట్టా నరసింహారావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియ జేయాలని అన్నారు. ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 820 మందికి కేవలం 310 మందికి మాత్రమే ఇల్లు కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు 33 శాతం మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు. దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి, వాటి కనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జిననే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు.

ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు కట్టా కృష్ణార్జునరావ్, వనమా విశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు,అప్పం సురేష్, కొణిజర్ల మండలం అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,మాదినేని సునీత, దుర్గాప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ ముంపు బాధితులకు సమాన ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

**కోర్టుకు వెళ్లిన వారికి రూ.12.54 లక్షలు మంజూరు**
**- కోర్టుకు వెళ్లని ఒంటరి బాధితులు ఇంకా నిరీక్షణలో**
**- ముంపుతో జీవనాధారాలు కోల్పోయిన ప్రజల ఆవేదన**
**- ఆర్‌అండ్ఆర్ కాలనీ కౌన్సిలర్లు కలెక్టర్, ఆర్డీఓకు వినతిపత్రం అందజేత**



గజ్వేల్ 16 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :మల్లన్న సాగర్ ముంపుతో అన్నీ కోల్పోయాం ఇప్పుడు న్యాయం కూడా కోల్పోవాలా? అంటూ ఒంటరి మహిళలు, పురుషులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పరిస్థితుల్లో ఉన్న బాధితులకు వేర్వేరు విధంగా ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీలు ఇవ్వడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో అనేక గ్రామాలు పూర్తిగా లేదా పాక్షికంగా ముంపుకు గురై, వందలాది కుటుంబాలు తమ పూర్వీకుల భూములు, ఇళ్లు, జీవనాధారాలను కోల్పోయాయి. ఒకప్పుడు స్వయం సమృద్ధిగా జీవించిన ప్రజలు ప్రస్తుతం పునరావాస కాలనీల్లో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఒంటరి మహిళలు, ఒంటరి పురుషులు అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మాత్రమే వారికి ప్రధాన ఆధారంగా మారింది. న్యాయం కోసం కొంతమంది బాధితులు కోర్టును ఆశ్రయించగా, వారికి ఏప్రిల్ 14న రూ.12,54,000 చొప్పున ఆర్థిక సహాయం అందింది. అయితే కోర్టుకు వెళ్లని ఇతర ఒంటరి బాధితులు ఇప్పటికీ అదే సహాయం కోసం ఎదురు చూస్తుండటం ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మేము ప్రభుత్వంపై నమ్మకంతో కోర్టుకు వెళ్లలేదు. కానీ ఇప్పుడు అదే కారణంగా మాకు నష్టం జరుగుతోంది అని అన్నారు. ముంపుతో మా జీవితాలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. కనీస న్యాయం కూడా అందకపోవడం బాధాకరం అని వేదన వ్యక్తం చేశారు. గురువారం ఆర్‌అండ్ఆర్ కాలనీ 7వ వార్డు కౌన్సిలర్ మన్యం విష్ణువర్ధన్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గుగ్లోత్ రమేశ్, 9వ వార్డు కౌన్సిలర్ శేరుపల్లి ఉపేందర్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ కోట బాబు, 11వ వార్డు కౌన్సిలర్ కొలిచిలిమా భవాని, 12వ వార్డు కౌన్సిలర్ నర్సింహారెడ్డి సమక్షంలో బాధితులు తమ సమస్యలను వివరించి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, ఆర్డిఓ సదానందంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ మల్లన్న సాగర్ ముంపుతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, వారికి సమాన న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పరిస్థితుల్లో ఉన్న ఒంటరి మహిళలు, పురుషులకు వేర్వేరు విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వడం అన్యాయమని తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారికి ఇచ్చినట్లే, కోర్టుకు వెళ్లని బాధితులకూ అదే స్థాయిలో ఆర్థిక సహాయం వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధి అంటే కేవలం ప్రాజెక్టులు నిర్మించడం మాత్రమే కాకుండా, ముంపుతో అన్నీ కోల్పోయిన ప్రజలకు జీవనోపాధి, భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రతి బాధితునికి సమాన న్యాయం చేయడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని బాధితులు తీవ్రంగా పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లిన వారికి ఇచ్చినట్లే, కోర్టుకు వెళ్లని ఒంటరి మహిళలు, పురుషులకు కూడా రూ.12.54 లక్షల ప్యాకేజీ వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ హక్కుల కోసం ఆందోళనలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## చిన్న చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయి

**ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి:ఎస్పీ రోహిత్ రాజు**
**- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్ " కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు.ఇల్లందు సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో ఇల్లందులోని అయిత ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మందికి పైగా స్థానికులు, ప్రముఖులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం,గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు,ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని,కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు.ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు,సుదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే,ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్ సైన్ బోర్డులు,ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై



నిర్లక్ష్యం చేయకుండా,సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.

## సదాశివపేట పట్టణ ప్రజల తాగునీటి సమస్యలపై జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష



సదాశివపేట ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి ప్రతినిధి :మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో వివరంగా సమీక్షించిన జగ్గారెడ్డి, నిర్మల సదాశివపేట పట్టణంలోని ప్రతీ ఇంటికి రోజూ గంటన్నర పాటు మంచినీళ్లు సరఫరా చేసేలా ప్రణాళికసింగూరు డ్యామ్ నుండి నేరుగా ఇంటింటికి మంజీర నీళ్లు అందేలా ఇంటెక్ వేల్, ఫిల్టర్ బెడ్, ట్యాంకులు, కొత్త పైపులైన్లనిర్మాణంసదాశివపేటకు ప్రతిరోజూ గంటన్నర నీళ్లు ఇవ్వాలంటే రూ. 135 కోట్లు ఖర్చువుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసిన ఇంజనీరింగ్ అధికారులు60 వేల జనాభాకు ప్రతిరోజూ 21 లక్షల గ్యాలెన్ల మంచినీళు అవసరం కాగా.. కొత్తగా నిర్మించే వాటర్ స్కీమ్ లో 52 లక్షల గ్యాలెన్ల నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పిన ఇంజనీర్లు 50 సంవత్సరాల వరకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో ఈ స్కీమ్ ఉండాలని సూచించిన జగ్గారెడ్డిఈనెల 17న వాటర్ ప్రాజెక్టు గురించి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించాలన్న జగ్గారెడ్డి



రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్ల అభిప్రాయాలు, వారి వార్డుల్లో సమస్యలను నమోదు చేసుకోవాలని సూచన ఈనెల 18వ తేదీన ఎంపీ, ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా కలిసి వారి అభిప్రాయాలు సైతం తీసుకోండి చివరగా ఈనెల 19న సదాశివపేట ప్రజల అభిప్రాయాలను సేకరించి ఏవైనా మార్పులు,చేర్పులు ఉంటే పరిశీలించండి అదేరోజు రాత్రి ఫైనల్ రిపోర్టు ను నాకు, నిర్మలకు అందిస్తే మరుసటి రోజు సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తానని పేర్కొన్న జగ్గారెడ్డిప్రాజెక్టు విలువ రూ. 135 కోట్లు అంచనా వేసినప్పటికీ .. ప్రజాభిప్రాయం ఆధారంగా ఆ విలువ పెరిగినా ఇబ్బంది లేదని సూచించిన జగ్గారెడ్డి, నిర్మల ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు అత్యవసరమైనందున ముందుగా తాగునీటి సమస్య పరిష్కరించి.. ఆ తర్వాత పేదలకు ప్లాట్లు, వార్డుకు రూ.8 కోట్ల చొప్పున అభివృద్ధి నిధుల గురించి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం..వాటర్ స్కీమ్ కు ఆమోదం రాగానే టెండర్లు పిలిచి రెండేళ్లలో పనులన్నీ పూర్తి చేస్తాం

## అధికారుల నిర్లక్ష్యానికి కొట్టిమిట్టాడుతున్న పారిశుద్ధ్య కార్మికుని ప్రాణం



రాజేంద్రనగర్,ఏప్రిల్16(నేటి శుభోదయ):తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే యేసు రత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రమాదానికి కరెంటు షాక్ తగిలి సనత్ నగర్ ఈ.ఎస్.ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పారిశుద్ధ్య కార్మికుడు ఎం.రాజశేఖర్ ను పరామర్శించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసురత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..శేర్లింగంపల్లి మున్సిపల్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ఎం.రాజశేఖర్ వయసు 32 సంవత్సరాలు,నివాసం పాపి రెడ్డి కాలనీ లింగంపల్లి,అతనికి భార్య,మూడు సంవత్సరాల ఒక కూతురు ఉన్నారు.శేర్లింగంపల్లి పరిధిలో పారిశుద్ధ్య కార్మికునిగా గత 11 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం12-4-2026 రోజు ఉదయం 5 గంటలకు విధులకు హాజరు కావడం జరిగింది.పాపి రెడ్డి కాలనీ కమాన్ కు ఫ్లెక్సీలు ఉండడంతో వాటిని తొలగించాలని ఎస్.ఆర్.పి బాల్ రాజు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ వినయ్ కు చెప్పడం జరిగిందన్నారు.అది కూడా పారిశుద్ధ్య కార్మికుడు ఎం.రాజశేఖర్ అతనితోనే ఫ్లెక్సీలను తొలగించాలని చెప్పడం జరిగిందన్నారు.ఎస్ఎఫ్ ఏ వినయ్ వెంటనే ఉదయం:6:30 గంటలకు నువ్వు ఫ్లెక్సీలు తీయాలని చెప్పడం జరిగింది.ప్రతి సర్కిల్లో ఫ్లెక్సీలను తొలగించే బాధ్యత ఎన్ఫోర్స్మెంట్ వెహికల్ మీద పనిచేసే వారిది.అధికారులు నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం ఎలాంటి భద్రత లేకుండా పారిశుద్ధ్య కార్మికునితో పాపిరెడ్డి కాలనీ కమానుకు 20 ఫీట్లపైన ఉన్నటువంటి కమాన్ కు కట్టిన ఫ్లెక్సీలు తీస్తుంటే కమాన్ కు రెండువైపులా విద్యుత్ వైర్లు ఉండడంతో కార్మికునికి కరెంటు వైర్లు తగిలి కరెంటు షాట్ కొట్టడంతో కార్మికుడు 20 ఫీట్ల పైనుండి క్రిందపడి ప్రమాదానికి గురైనాడు.అదేవిధంగా కుడికాలు కూడా విరగడం జరిగింది.మున్సిపల్ అధికారులు ఇప్పటి వరకు ఏలాంటి బాధ్యత లేకుండా వ్యవహరించడం సరి అయింది కాదు.పై అధికారులు ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా ఫ్లెక్సీలను తొలగించమని చెప్పినటువంటి ఆర్.ఎస్.పి బాలరాజు ను సస్పెండ్ చేయాలి.ప్రమాదానికి గురైన కార్మికులని కుటుంబాన్ని ఆదుకోవాలి.ఆ కుటుంబాన్ని ఆదుకోకపోతే కార్మికులతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాము.



## ప్రజా పాలన లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి

### స్పెషల్ ఆఫీసర్ రాజేందర్




ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఇంచార్జ్ ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ అధ్యక్షతన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ .....ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి, వ్యవసాయ సేవలు, పశు సంవర్ధక కార్యక్రమాలు, అంగన్వాడి సేవలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో



ఆలస్యం లేకుండా శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఏవో నరసింహారావు, ప్రభుత్వ వైద్యాధికారి బాలకృష్ణ, పశువైద్యాధికారి సుబ్బారావు, ఎంపీఓ జీఎస్ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, వివిధ శాఖల మండల అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## విలన్ టు హీరో, హీరో టు విలన్

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎందరో ప్రముఖ నటులు తొలుత విలన్లుగా చేసి హీరోలై తిరిగి విలన్ లుగా అనేక భాషా చిత్రాలలో నటిస్తున్నారు. అంతర్జాతీయ ఖ్యాతిని గడిస్తున్నారు. రెబల్ స్టార్ కృష్ణంరాజు హీరోగా చిత్ర పరిశ్రమలో అడిగిడి తరువాత అనేక విలన్ పాత్ర పోషించి తిరిగి హీరోగా ప్రఖ్యాతను గడించారు. మెగాస్టార్ చిరంజీవి సైతం తొలుత విలన్ గా కొన్ని చిత్రాలు నటించి తరువాత హీరోగా ఖ్యాతి గడించారు. మోహన్ బాబు ప్రతి నాయకుడిగా ప్రవేశించి ఎన్నో వందల చిత్రాలలో నటించి తిరిగి సొంత నిర్మాణం చేపట్టి హీరోగా ఖ్యాతి గడించారు. తిరిగి మళ్లీ ప్రాముఖ్యత ఉన్న విలన్ పాత్రలలో నటిస్తున్నారు. తొలుత అనేక చిత్రాలలో విలన్ గా నటించిన శ్రీకాంత్ తదునంతరం అనేక అనేక కుటుంబ చిత్రాలలో హీరోగా నటించిన తిరిగి విలన్ గా నటిస్తున్నారు. మహిళా ప్రేక్షకుల ఆదరణ పొందిన కుటుంబ చిత్రాలు హీరో జగపతిబాబు అనేక చిత్రాలలో హీరోగా నటించిన తదునంతరం విలన్ గా రూపాంతరం చెంది పలు భాషా చిత్రాలలో విలన్ గా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు సుమన్ సైతం హీరోగా అనేక చిత్రాలలో నటించి విలన్ గా రంగ ప్రవేశం చేసి పలు భాషా చిత్రాలలో నటించడం జరిగింది . భానుచందర్ తొలుత కొన్ని సినిమాలలో విలన్ గా చేసి మళ్లీ హీరోగా యాక్షన్ హీరోగా అనేక చిత్రాలను నటించి తిరిగి విలన్ గా కొన్ని చిత్రాలలో నటించారు. నటుడు వినోద్ కుమార్ హీరోగా అనేక చిత్రాలు చేసి విలన్ గా అడపాదడపా దర్శనమిస్తున్నారు. ఇక ఇతర భాష నటులను ప్రస్తావిస్తే తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ తొలుత విలన్ గా ప్రవేశించి హీరో ఖ్యాతిని పొందారు. ఆయన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు రూపొందించిన ఆమె కథ లో విలన్ గా నటించారు. కమలహాసన్ సినిమాలో కూడా కొన్ని సినిమాల్లో విలన్ గా నటించారు. సత్యరాజ్ విలన్ గా అనేక చిత్రాలలో నటించే హీరోగా ప్రవేశించారు. ప్రముఖ నటుడు శరత్ కుమార్ కూడా కొన్ని సినిమాలలో విలన్ పాత్రలు పోషించి మెప్పించి తిరిగి హీరోగా నటిస్తున్నారు. అలనాటి మేటి తమిళ నటుడు జయశంకర్ హీరోగా తదనంతరం విలన్ గా అనేక పాత్రలు పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ సైతం హీరోగా కొనసాగుతూనే విలన్ గా తన ప్రస్థానాన్ని అడపాదడపా కొనసాగుతున్నారు. మలయాళం మలయాళ ప్రముఖ హీరో నటులు హీరోలుగా పేరుగాంచి విలన్లుగా కూడా నటిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా సురేష్ గోపి, పృథ్వీరాజ్ ఇతరత్న నటులు ఉన్నారు. అలాగే కన్నడంలో చూస్తే సుదీప్ హీరోగా నటిస్తూనే విలన్ పాత్రలు చేస్తూ మెప్పించడం జరిగింది. హిందీ ప్రముఖ నటులు హీరోగా చేస్తూనే విలన్లుగా మెప్పించారు. అక్షయ్ కుమార్, వివేక్ కోబ్రాయి, అక్షయ్ కన్నా ఉన్నారు. సాయికుమార్, సుధీర్ బాబు, గోపీచంద్ వంటి వారు కూడా విలన్ గా చేసి హీరోలుగా కొనసాగుతున్నారు. విశేషమేమిటంటే అలనాటి నేటి నటుడు సూపర్ స్టార్ కృష్ణ ప్రైవేట్ మాస్టార్ అనే చిత్రంలో విలన్ గా నటించడం జరిగింది. అలాగే నటభూషణ్ శోభన్ బాబు పొట్టి ప్లీడర్ సినిమాలో విలన్ గా నటించారు. ఏది నిజం అనే సినిమాలో నాగభూషణం హీరోగా నటించారు. తదునంతరం అనేక చిత్రాలలో విలన్ గా నటించారు. నేటి యువతరం అయినా ఆది పినిశెట్టి హీరోగా నటిస్తూనే అనేక చిత్రాలలో విలన్ గా నటించడం జరిగింది. వారి వారి పాత్రలను బట్టి ప్రాముఖ్యతను బట్టి చాలామంది విలన్ గా నటించేందుకు ముందుకు వస్తున్నారు. యువతరం నటులు గాని పాత మేటి నటులు కానీ. సినీ రంగానికి భాషా బేధాలు ప్రాంతీయవాదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా అనేక భాషల్లో నటించటమే కాకుండా మన దర్శకుల స్ఫూర్తితో పాన్ ఇండియాగా అనేక దేశాలలో మన దేశ చిత్రాలు విశ్వ ఖ్యాతిని గడిస్తున్నాయి. అది మనకు మన దేశానికి గర్వకారణం గా చెప్పవచ్చు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

### వాక్సెన్ యూనివర్సిటీ, సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ మెలకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాలుగో రోజు (ఏప్రిల్ 16) వాక్సెన్ యూనివర్సిటీ, సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్ హాజరైనట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన తప్పనిసరి అని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరిస్తూ, డ్రైవర్ ముందుగా తన వాహనం పరిస్థితి గురించి తెలుసుకుని ఉండాలని, ప్రయాణించే రహదారి పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వాహనాన్ని ఎంత వేగంగా నడుపుతున్నామన్నది కాదు, ఆ వేగాన్ని నియంత్రించగలగడం ముఖ్యమని అన్నారు. అజాగ్రత్తగా వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, డ్రైవింగ్ సమయంలో పూర్తి ఏకాగ్రతతో ఉండాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నివారించాలని సూచించారు. విశ్రాంతి లేకుండా నిరంతరం డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. డ్రైవింగ్‌లో ఎంత నైపుణ్యం ఉన్నా ఎదుటివారి తప్పిదాల వలన కూడా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, కాబట్టి డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐపీఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ఎవరూ అతీతులు కాదని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని అన్నారు. అతివేగం క్షణిక ఆనందాన్ని కలిగించినప్పటికీ, ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. గమ్యాన్ని చేరుకోవడం ఎంత ముఖ్యమో, సురక్షితంగా చేరుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసే వ్యక్తులను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాహ్ వీర్ పథకం ఒక ముఖ్యమైన రోడ్డు భద్రత కార్యక్రమమని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే (గోల్డెన్ అవర్ మొదటి 60 నిమిషాలు) బాధితుడికి సహాయం చేసి ఆసుపత్రికి చేర్చిన వ్యక్తిని "రాహ్ వీర్" అని పిలుస్తారని చెప్పారు. అటువంటి వ్యక్తులకు ప్రభుత్వం తరఫున రూ. 5,000 వరకు నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదం లేదా హార్ట్ అటాక్ జరిగినప్పుడు కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. అనంతరం నేను ట్రాఫిక్ నియమాలను పాటిస్తాను అని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మహిళా కానిస్టేబుల్ ఇందిరా, డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ ఎలా చేయాలి, రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలి అనే విషయాలను స్పష్టంగా, సులభంగా అర్థమయ్యేలా వివరించారు.వాక్సెన్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ సేఫ్టీ హెల్మెట్ గురించి యాజమాన్యం వివరిస్తూ, ప్రమాదం లేదా అనుకోని పరిస్థితుల్లో హెల్మెట్‌లో అధిక ఉష్ణోగ్రత (హీట్) ఉత్పత్తి అయితే సెన్సార్ ఆక్టివేట్ అయ్యి హెల్మెట్ చల్లబడే విధంగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం చేరే విధంగా ఇది పనిచేస్తుందని, ప్రమాదం జరిగిన సమయంలో వాహనం వేగం ఎంత ఉందో కూడా నమోదు అవుతుందని చెప్పారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు ఎస్ఓఎస్ సౌకర్యం కూడా ఇందులో కల్పించబడిందని తెలిపారు.బస్సుల్లో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, పొగ గుర్తించిన వెంటనే సెన్సార్ ఆక్టివేట్ అయ్యి పొగను బయటకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం సమయంలో ప్రయాణికులు సులభంగా బయటపడేందుకు ఆటోమేటిక్ గ్లాస్ బ్రేకింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో వాక్సెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లూరు రామకృష్ణ వర్మ, డైరెక్టర్ సెక్యూరిటీ శశికాంత్ ఉపాధ్యాయ్ (రిటైర్డ్ ఐజీ), డీన్ స్కూల్ ఆఫ్ లా డా. ఎ. శ్రీలత, డీన్ స్కూల్ ఆఫ్ సైన్స్ డా. దయాశంకర్, అసోసియేట్ డీన్ డా. బ్యూటీ పాండే, రిజిస్ట్రార్ శ్రీ అభిజీత్ శిరోద్కర్, డీన్ ఆర్కిటెక్చర్ సోనియా గుప్తా, హెడ్ ఆఫ్ సెక్యూరిటీ డా. ఏవీఎస్ శ్రీధర్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఐ రాజేష్ నాయక్, కావేరి తదితరులు పాల్గొన్నారు.




## నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి
- ఏదులాపురం మున్సిపాలిటీ లో చేపట్టిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, కూసుమంచి వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో, బాధ్యతతో పనులు నిర్వహించడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కి మద్దతుగా నారిశక్తి వందన్ పాదయాత్ర

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:కొన్ని ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలతో సరిపెట్టి , ఓట్లకోసం మాత్రమే పార్టీలు వాడుకుంటుంటే, అమలు చేయడానికి ధైర్యం చూపిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని, ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. మహిళలను గౌరవించే దేశమే అభివృధి చెందుతుందనీ, మహిళా సాధికారత కోసం ఎన్నో చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం,మరో అధ్యాయానికి నాంది పలుకుతూ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం.మహిళా లోకానికి మన దేశం ఇస్తున్న అరుదైన గౌరవమని. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు, ఇది కేవలం ఒక చట్టం కాదు, కోట్లాది ఆడబిడ్డల ఆశలు, ఆకాంక్షలకు రూపం, నారీ శక్తి వందన్ అధినియం భారత రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారీశక్తిని గౌరవించే దేశమే నిజంగా అభివృద్ధి చెందుతుందని, కొన్ని ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలు మాత్రమే వినిపించాయని,,ఇది కేవలం ఒక చట్టం కాదని , కోట్లాది ఆడబిడ్డల ఆశలు, ఆకాంక్షలకు రూపమని, నారీ శక్తి వందన్ అధినియం భారత దేశ రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది అని అన్నారు, ఇప్పటివరకు పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14 శాతం మాత్రమే ఉండేదని, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టమైన టైమ్‌లైన్ ఇచ్చిన ప్రభుత్వం ప్రప్రథమంగా ఇదేనన్నారు, ఈ బిల్లు ద్వారా



లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచి దాదాపు 273 సీట్లు మహిళలకు కేటాయించేలా భారీ రిఫార్మ్ చేస్తున్నారని, ఎస్ సి,ఎస్ టి మహిళలకు కూడా రిజర్వేషన్ లో వాటా ఉండేలా ఈ చట్టం రూపుదిద్దుకుంటోందని అన్నారు. ఈ రిజర్వేషన్ 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని, అంటే ఇది తాత్కాలిక రాజకీయ నిర్ణయం కాదనీ, దీర్ఘకాలిక దిశ అని తెలిపారు, దేశవ్యాప్తంగా మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో క్వాలిటీ, పారదర్శకత పెరుగుతుందన్నారు, మహిళలు నిర్ణయాల్లో భాగమైతే కుటుంబం, సమాజం, దేశం మూడు స్థాయిల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మూడు రంగాల్లో మహిళలను శక్తివంతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని , ఇప్పుడు దేశవ్యాప్తంగా జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పూర్తి స్థాయిలో రిజర్వేషన్ అమలు అవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు నిజమైన, గౌరవప్రదమైన అధికారాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి ,శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ యాదవ్,, రవీందర్రావు, వసంత్ యాదవ్, కాంటెస్టేడ్ కార్పొరేటర్ సింధు రెడ్డి, పద్మ, రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, లలిత రెడ్డి,

## కుటుంబాలను కూల్చేస్తున్న మద్యం వ్యసనం

**-ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ నవోదయ సిద్దార్థ**



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి:మద్యం బానిసత్వం కుటుంబాలను కూల్చేస్తోందని, మద్యానికి దూరంగా ఉండి గర్వంగా జీవించాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ నవోదయ సిద్దార్థ అన్నారు. ఆయన గురువారం నారాయణఖేడ్ నేటి శుభోదయ ప్రతినిధి తో మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో మద్యం సేవనం అలవాటుగా మారి, అది క్రమంగా బానిసత్వంగా మారుతోందన్నారు. ఒకప్పుడు వినోదంగా ప్రారంభమైన ఈ అలవాటు ఇప్పుడు కుటుంబాలు, ఆరోగ్యం, భవిష్యత్తును నాశనం చేస్తున్న మహా సమస్యగా మారిందని చెప్పారు.బానిసత్వం స్నేహితుల ఒత్తిడి, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం, ఆనందం కోసం మొదలై, కొంతకాలానికి నియంత్రణ కోల్పోయే స్థాయికి చేరుతుందని తెలిపారు. “కొంచెం మాత్రమే” అన్న భావనతో ప్రారంభమైన అలవాటు, చివరకు పూర్తిగా అదుపు తప్పే స్థితికి దారితీస్తుందని చెప్పారు.మద్యం బానిసత్వం వల్ల కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, భార్యా పిల్లలపై మానసిక, శారీరక వేధింపులు జరుగుతున్నాయని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు, పిల్లల భవిష్యత్తు చీకట్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక వ్యక్తి అలవాటు మొత్తం కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టేస్తోందని పేర్కొన్నారు.మద్యం అధికంగా సేవించడం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని, కాలేయం (లివర్) దెబ్బతినడం, గుండె సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలు పెరగడం, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికమవుతున్నాయని తెలిపారు. మద్యం తాత్కాలిక ఆనందాన్ని ఇస్తుంది కానీ శాశ్వత నష్టాన్ని మిగులుస్తుందని హెచ్చరించారు.సమాజంపై కూడా మద్యం తీవ్ర ప్రభావం చూపుతోందని, రోడ్డు ప్రమాదాలు పెరగడం, నేరాలు అధికమవడం, యువత భవిష్యత్తు ప్రమాదంలో పడడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. మద్యం బానిసత్వం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సామాజిక సమస్యగా మారిందన్నారు.ఈ సమస్య నుంచి బయటపడటం సాధ్యమేనని, కుటుంబ సభ్యుల మద్దతు అత్యవసరమని చెప్పారు. వైద్యుల సహాయం తీసుకోవడం, డీ-అడిక్షన్ కేంద్రాలను సంప్రదించడం, సానుకూల ఆలోచనలు మరియు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. మద్యం సమస్యలకు పరిష్కారం కాదని, అది సమస్యలకే మూలమని స్పష్టం చేశారు.ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మద్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని, బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం, ప్రతి యువకుడు మద్యం బానిసత్వం నుండి దూరంగా ఉండాలని, సమాజాన్ని ఆరోగ్యంగా, సురక్షితంగా మార్చడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అస్తిత్వానికే అవమానం

**: బేషరతుగా క్షమాపణ చెప్పాలి.**

**-తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 16:) రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం విలేఖరులతో మాట్లాడిన ఆయన, ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు “తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరిగిన ప్రక్రియ. దీనిని మత ప్రాతిపదికన, తీవ్ర రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య చారిత్రక అజ్ఞానానికే కాక, భారత రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుంది“ అని పాండురంగారెడ్డి మండిపడ్డారు.త్యాగాల గడ్డపై చులకన భావందశబ్దాల పాటు విద్యార్థులు, యువకులు, రైతులు తమ ప్రాణాలను, భవిష్యత్తును పణంగా పెట్టి సాగించిన మహోన్నత పోరాట ఫలితం నేటి తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. “ఉద్యమకారుల త్యాగాలను, ప్రజల ఆకాంక్షలను చులకన చేస్తూ మాట్లాడటం ఒక పార్లమెంట్ సభ్యుడి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రాంతీయ ఆకాంక్షలను గుర్తించడం భారత సమాఖ్య స్ఫూర్తిలో భాగం, కానీ దానిని అపహాస్యం చేయడం గర్హనీయం“ అని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి హెచ్చరిక తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఇప్పటికే ఈ అంశంపై స్పందిస్తూ, తెలంగాణ నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీలు ఈ విషయంలో మౌనం వీడాలని, తేజస్వీ సూర్యతో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేసిన విషయాన్ని పాండురంగారెడ్డి గుర్తు చేశారు. ఉద్యమకారుల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.తెలంగాణ సమాజానికి, ఉద్యమకారులకు తేజస్వీ సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. పార్లమెంట్ గౌరవాన్ని తగ్గించేలా చేసిన ఈ వ్యాఖ్యలను తక్షణమే పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి.తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీలు తమ పార్టీ సహచరుడి వ్యాఖ్యలను ఖండించి, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడాలి. తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసే ఏ శక్తినైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని కప్పాటి పాండురంగారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




సంగారెడ్డి, ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా,టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్ హెచ్ జి మహిళలు సహకరించాలని కోరారు.ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌సి జిఎం తుల్జా నాయక్ , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసిల్దార్ రవికుమార్ ,ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కల్హేర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఖేడ్ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమీక్ష సమావేశం గురువారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మండలానికి చెందిన సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, వ్యవసాయం, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్య, స్వయం సహాయక సంఘాల శాఖల అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో అమలవుతున్న పథకాల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాలకు మేలు చేకూరేలా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జావీద్ భౌతికకాయాన్ని నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సూర్యాపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జావేద్ పార్థివ దేహానికి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళి అర్పించారు. ఖమ్మం నగరంలో గల రెడ్ హిల్స్ లోని మహ్మద్ జావేద్ స్వగృహానికి వెళ్లిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జావేద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకొని మంత్రి తుమ్మల భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం లోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌మహేశ్వరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్ యాదయ్య హాజరయ్యారు.సమస్త సర్పంచులు,మండల ప్రత్యేక అధికారి,మండల నోడల్ అధికారి,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శులు,మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.సామాజిక అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ పి.శైలజ రెడ్డి మాట్లాడుతూ,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేస్తే మహేశ్వరం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దవచ్చని పిలుపునిచ్చారు.



## ధర్మవీర్ ప్రజాపతిని కలిసిన కాసుల సురేష్ మర్యాదపూర్వక సమావేశం

**ఉత్తర ప్రదేశ్ హోం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాసుల సురేష్.**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్ ఉత్తరప్రదేశ్ హోంమంత్రి ధర్మవీర్ ప్రజాపతిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో పరస్పర అభివృద్ధి అంశాలు,ప్రజా సమస్యలు మరియు పరిపాలనకు సంబంధించిన విషయాలపై చర్చ జరిగినట్లు తెలియజేశారు.రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడాలని కాసుల సురేష్ ఆకాంక్షించారు.మంత్రి ధర్మవీర్ ప్రజాపతి కూడా కాసుల సురేష్ ని అభినందిస్తూ,ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు

## 22వవార్డు బోర్ వేయించిన కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారాం



సదాశివపేట ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మున్సిపల్ 22వ వార్డులోని అభివృద్ధి పనిలో భాగంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి మన 22వ వార్డు కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారాం ఆధ్వర్యంలో సలీం వాళ్ళ ఇంటిదగ్గర బోర్ వేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు నాయకులు తుకుడే దాస్, గడిల వీరేశం, వీఎ. సలీం, హన్మయ్య తిరుపతి, రాజశేఖర్, అశోక్, బాలరాజ్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తొర్నల్ గ్రామ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు సర్పంచ్ వినతి



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి:ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మనూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో తొర్నల్ గ్రామ సర్పంచ్ సంగమేష్ పటేల్ పాల్గొని గ్రామానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలపై సబ్ కలెక్టర్ ఉమాహరతి కి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పేదల గృహాల నిర్మాణం వంటి అంశాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలియజేశారు.వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ ఉమాహరతి గ్రామ సమస్యలను సానుకూలంగా పరిగణించి సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందు ఉంచుకునే అవకాశం కలిగిందని తెలిపారు.

## శ్రీ చైతన్య ఆటనమస్లో రికార్డు స్థాయి ఫలితాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పాన్నేకల్లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ విడుదల చేసిన ఆటనమస్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలు విశేష విజయాన్ని నమోదు చేశాయి. ఈ ఫలితాలను కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ విడుదల చేశారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ శ్రీ చైతన్య విద్యా విధానంలో ముఖ్య భాగమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ ఫలితాలలో తాళ్లపల్లి భానుస్ 9.65 ఎస్ జిపిఏ సాధించగా, 6 మంది 9.5 ఎస్ జిపిఏ , 43 మంది 9 ఎస్ జిపిఏ పైగా సాధించారు. జేఎన్టీయూ హైదరాబాద్ పరిధిలో ఈ స్థాయి ఫలితాలు మా విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇండస్ట్రీ నిపుణులు, జెఎన్టీయూ ప్రొఫెసర్లు, మా అధ్యాపకులు రూపొందించిన నూతన సిలబస్కు అనుగుణంగా అధ్యాపకులు సిద్ధం చేసిన మైక్రో షెడ్యూల్, స్టడీ మెటీరియల్ విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని వివరించారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ సిలబస్ మార్పులకు అనుగుణంగా అధ్యాపకులకు నిరంతరం శిక్షణ అందిస్తున్నామని, అదే విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలకు నాంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నర్సిరెడ్డి, డీన్ డాక్టర్ వి. సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇన్చార్జ్ కృష్ణ ప్రసాద్, విభాగాధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, లైసెన్సులు, పార్కుల నిర్వహణపై కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి దృష్టి




మల్కాజిగిరి, ఏప్రిల్ 16: :మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం, వాణిజ్య దుకాణాల లైసెన్సులు, పార్కుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం నిర్వహించిన ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా పలు ప్రాంతాలను సందర్శించి అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. టెలిఫోన్ కాలనీ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, పారిశుధ్య కార్మికులతో మాట్లాడి ప్రతి ఇంటికి తప్పనిసరిగా చెత్త సేకరణ జరగాలని, ఒక్క ఇంటి కూడా మిగలకుండా పూర్తి కవరేజ్ ఉండాలని ఆదేశించారు. హుడా కాంప్లెక్స్‌లోని వాణిజ్య దుకాణాలను తనిఖీ చేసి, ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. ప్రతి దుకాణదారుడు తమ లైసెన్సును స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. సరోర్నగర్‌లోని తెలంగాణ పార్క్‌ను సందర్శించిన కమిషనర్, పార్క్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీళ్లు పోసి, పార్క్‌ను పరిశుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌరులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంలో నిర్లక్ష్యం సహించబోమని కమిషనర్ హెచ్చరించారు.



## కాంగ్రెస్ నేత జావీద్ కు కాంగ్రెస్ కార్యాలయంలో ఘన నివాళి అర్పించిన నేతలు, మంత్రులు, అభిమానులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: అకాల మరణం చెందిన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు, పి సి సి మెంబర్ మహ్మద్ జావేద్ అంతిమయాత్రలో భాగంగా గురువారం సాయంత్రం 05.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సందర్శనార్థం ఉంచారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహ్మద్ జావేద్ పార్థివ దేహాన్ని సందర్శించి, వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మహ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా నగర రాజకీయాలకు తీరని లోటని అని అన్నారు. కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి, క్రమశిక్షణ గల నాయకుడిగా ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఖమ్మం లో నిర్వహించిన జావేద్ అంతిమయాత్రలో స్వయంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, ముస్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, రాష్ట్ర ముస్లిం మీ వృత్తి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేధుల్లా కొత్వాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం ,మిక్కిలినేని నరేందర్,ముస్తఫా,పైడిపల్లి కిషోర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో ఉపాధి హామీ పనులు ప్రారంభం,మరియు ఉచిత కంటి వైద్య శిబిరం

**-సర్పంచ్ బూజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి**



నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు సర్పంచ్ బుజ్జూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ నుంచి కూలీల భాగస్వామ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఉపాధి కల్పించడమే లక్ష్యమని, కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రోజుకు 37 వేతనం చెల్లిస్తున్నామని తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో ప్రజలందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు చేసి, కంటి పరీక్షలకు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్,వార్డు సభ్యులు,ఆసుపత్రి సిబ్బంది,గ్రామ పెద్దలు,ఢిల్లీ నిరంజన్, భాష మౌని రాములు,తిరుమణి భాస్కర్,ఆంజనేయులు,పబ్బతి రాజు, బొచ్చుపల్లి రవి,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

జనరల్ న్యూస్

శుక్రవారం - 17 - ఏప్రిల్ - 2026

# మహిళలందరూ అక్షరాస్యులుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్ పిలుపు

రంగారెడ్డి,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):మహిళలందరూ అక్షరాస్యులుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఫరూక్ నగర్ మండలం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్,జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతంతో మండల సభను ప్రారంభించారు. ఎంపీడీవో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. మండల సభలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లు పంచాయతీ రాజ్ కమిషనర్,కలెక్టర్,స్థానిక శాసన సభ్యులు సందర్శించారు. అనంతరం వివిధ శాఖల మండల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ,రైతు బీమా,ఇందిరమ్మ ఇళ్లు,స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు,కొత్త రేషన్ కార్డులు,పాస్



బుక్కులు,సన్న బియ్యం పంపిణీ,వైద్య సేవలు,తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం,ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా,మధ్యాహ్న భోజన పథకం-ఇంటర్మీడియట్ కు విస్తరణ,విభిన్న ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు,పంటల వైవిధ్యం,సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజ్ మాట్లాడుతూ..మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇప్పటికి తెలంగాణలోని 558 మండలాలలో మహిళలను బస్సులకు యజమానులను చేసినట్లు వెల్లడించారు. కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్న,కాంట్రాక్టు పద్ధతిలో బస్సులు తీసుకోవాలన్న ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతలను మహిళలకు అప్పగించి ఉపాధి దిశగా వారిని ముందడుగు వేయించడమే కాకుండా బస్సుల కొరత కూడా తీర్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేవలం బస్సులు మాత్రమే కాకుండా సోలార్ ప్లాంట్లు,పెట్రోల్ బంకులను కూడా మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల భవనాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్మాణం తలపెట్టిందని. ఇందులో భాగంగా మూడు నెలల్లో 8000 భవనాలను నిర్మించేందుకు శ్రీకారం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ద్వారా మహిళా సంఘానికి స్థలాన్ని మహిళలు తమ హక్కుగా తీసుకున్నరని,మహిళలలో అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకమని,15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకొని సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని



తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాలని అన్నారు. ఇటీవల వాహనాలు విపరీతంగా పెరిగి,ట్రాఫిక్ సమస్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించే దిశగా ప్రజలు,అధికారులు,పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ప్రతి ఒక్కరు విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని,ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడకం ద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడం,అతివేగంగా వెళ్లడం వంటివి నివారించుకోవాలని అన్నారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా పోలీసులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన కొనసాగుతుందని,వర్షాకాలం వస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఉద్దేశంతో వేసవిలోనే అన్ని ఇండ్లను పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారులు పని చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఆ దిశగా అందరూ పని చేయాలని అన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు చాలా వరకు ఇప్పటికే పూర్తి కాగా మిగిలినవి చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలు సర్పంచ్లు తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు,అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాంలు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి,మున్సిపల్ చైర్మన్,డిపిఓ సురేష్ మోహన్,పిడి డి.ఆర్.డి.ఏ శ్రీలత,డిసిపి శిరీష,ఆర్డీవో సరిత ఎంపీడీవో బన్సీలాల్,ఏసిపి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ నాగయ్య, సర్పంచులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యల నివారణకు ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ ముందడుగు



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 5.వ వార్డ్ లోని దత్తాత్రేయ కాలనీలో వేసవి కాలంలో తలెత్తే తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షెట్కార్ నూతన బోర్‌వెల్ తవ్వకాలను గురువారం ప్రారంభించారు. కాలనీలో నీటి కొరతను తగ్గించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 5వ వార్డ్ సభ్యుడు మహేష్, 13వ వార్డ్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, లక్ష్మణ్ కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రాజు, శ్రీనివాస్ గౌడ్ మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్న సమయంలో బోర్‌వెల్ తవ్వకం చేపట్టడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. ఈ చర్యల ద్వారా కాలనీలో నీటి సమస్యలు చాలా వరకు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీహార్‌పై బీజేపీ ముద్ర - ప్రాంతీయ పార్టీలకు అలెర్ట్

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: బీహార్లో బిజెపి ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కుష్వాహ్ సామాజిక వర్గానికి చెందిన సామ్రాట్ చౌదరి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న నాయకుడు. అదేవిధంగా ఆయన కుటుంబం కూడా దాదాపు 40 సంవత్సరాలకు పైగానే రాజకీయాల్లో ఉంది. ఈ కుటుంబం గురించి పక్కన పెడితే బీహార్లో బిజెపి ప్రస్థానం ప్రారంభం కావడం, ఏకంగా ఇప్పుడు అధికారం దక్కించుకునే వరకు జరిగిన పరిణామాలను గమనిస్తే అనేక ఆశ్చర్యకర విషయాలు కనిపిస్తాయి. గతంలో కేవలం ఒకటి రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైన బిజెపి గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కేవలం పొత్తులకు మాత్రమే పరిమితం అవుతామని ప్రకటించింది. అంతేకాదు బీహార్లో నితీష్ కుమార్ ప్రభుత్వమే ఐదు సంవత్సరాలు కొనసాగుతుందని కూడా ఎన్నికల సమయంలో చెప్పింది. అటువంటి పార్టీ ఎన్నికల జరిగి కనీసం ఆరు నెలలు కూడా గడవక ముందే అధికారాన్ని దక్కించుకోవడం ముఖ్యమంత్రి పీఠంపై తనదైన ముద్ర వేయడం వంటివి ఆశ్చర్యకరంగా మారాయి. ఉర్దూలో ఒక సామెత ఉంది. తల దాచుకోవడానికి ఒంటెకు చోటిస్తే మొత్తం గుడారాన్ని లేపేసింది- అని అంటారు. ఇప్పుడు బీజేపీ వ్యవహారం కూడా అలాగే ఉంది. ఒకప్పుడు తమతో పొత్తు పెట్టుకోవడానికి కూడా పార్టీలు సహకరించని పరిస్థితి బీహార్లో బీజేపీకి కనిపించింది. ఎందుకంటే బీహార్ అనేది అనేక సామాజిక వర్గాల సమాహారంతో నిండిన రాష్ట్రం. ముఖ్యంగా బీసీలు, మైనారిటీలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం. బీహార్ మత చాంద్రసానికి, మతతత్వ పార్టీలకు అవకాశం ఇవ్వలేదు. అటువంటి సమయంలో పొత్తులు పెట్టుకోవడానికి కూడా అవకాశం



లేని బిజెపి నెమ్మది నెమ్మదిగా విజృంభించి ఇప్పుడు ఏకంగా అధికారాన్ని దక్కించుకుంది. వాస్తవానికి గత ఎన్నికలకు- ఇప్పుడు అధికారం దక్కించు కోవడానికి ఈ మధ్య జరిగిన పరిణామాలను గమనిస్తే, బీహార్ ప్రజలు నితీష్ కుమార్ ను చూసి ఓటేశారు అన్నది వాస్తవం. కానీ ఆరు మాసాలు కూడా తిరగకుండానే అదే నితీష్ కుమార్ ను రాజ్యసభకు పంపించి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఈరోజు బిజెపి అవతరించింది. దీనివల్ల ఎవరికి ఎలాంటి నష్టం ఉంటుంది అంటే రాజకీయంగా చూసుకున్నప్పుడు ప్రాంతీయ పార్టీగా ఉన్న జేడీయు నష్టపోవడం ఖాయంగా కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర ప్రాంతీయ పార్టీలుగా ఉన్న ఆర్జెడి వంటివి కూడా దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుంది. బిజెపి విషయంలో ఇది కొత్త కాదు. గతంలో అస్సాంలోను ఇదే తరహా రాజకీయాలు కనిపించాయి. అక్కడ కూడా ప్రాంతీయ పార్టీలతో జట్టు కట్టిన బిజెపి ఆ పార్టీలను మచ్చిక చేసుకుని నెమ్మది నెమ్మదిగా అధికారంలోకి వచ్చింది. గడిచిన 10 సంవత్సరాల్లో ఆ పార్టీ అక్కడ అధికారంలో కొనసాగుతోంది. అయితే వాస్తవానికి తొలిసారి అస్సాంలో కూడా బిజెపిని చూసి ఎవరూ ఓటేయలేదు. స్థానికంగా ఉన్న పార్టీ బోడోలాండ్ ను చూసి ఓటేశారు. ఆ పార్టీని నెమ్మదిగా బిజెపిలో విలీనం చేసుకుని అధికారం దక్కించుకుంది. ఇక్కడ మరో చిత్రమైన విషయం ఏమిటంటే కేంద్రంలో అధికారంలో ఉన్న విషయాన్ని పక్కన పెడితే రాష్ట్రాల్లో అధికారం చేపడుతున్న బిజెపి ఇరుగుపొరుగు పార్టీల నుంచి వచ్చిన వారిని ముఖ్యమంత్రులు చేయటం ఆసక్తికర విషయం. ఉదాహరణకు అస్సాంలో సీఎంగా ఉన్న హిమంత విశ్వ శర్మ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చారు. ఆయన్ని చూసే అక్కడ బిజెపి డెవలప్ అయింది. ఇక ఈయనకు ఆర్ఎస్ఎస్ మూలాలు కూడా ఏమీ లేదు. బిజెపి నుంచి వచ్చారు కాబట్టి సహజంగా ఆర్ఎస్ఎస్ మూలాలు ఉంటాయని అనుకుంటారు. కానీ హిమంతకు ఆర్ఎస్ఎస్ మూలాలు ఏమీ లేవు. అదే విధంగా ప్రస్తుతం బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సామ్రాట్ చౌదరికి కూడా ఎటువంటి ఆర్ఎస్ఎస్ మూలాలు లేవు. పైగా ఈయన కూడా ఆర్జెడి సహా జెడియుల నుంచి వచ్చిన నాయకుడు. ఈ రెండు పార్టీలు మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీలు కావడం విశేషం. అదేవిధంగా ఇప్పుడు పశ్చిమ బెంగాల్లో బిజెపి కనుక విజయం దక్కించుకుంటే అక్కడ కూడా కాంగ్రెస్ అనంతరం తృణమూల్ కాంగ్రెస్ లో చేరి తర్వాత బిజెపిలోకి వచ్చిన సుభేందు అధికారిని ముఖ్యమంత్రిగా చేసే అవకాశం కనిపిస్తుంది. మొత్తంగా బిజెపిని గమనిస్తే ప్రాంతీయ పార్టీలు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో రాయికోడ్-మార్కెట్ కమిటీ చైర్మన్,మంతూర్ సుధాకర్ రెడ్డి



మునిపల్లి ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి :మండల పరిధిలో,ఉన్న రైతు వేదికలో మార్చి,06వ తేదీ నుండి 99 రోజుల పాటు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోభాగంగా,ఈరోజు నిర్వహించిన,మండల స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగాహాజరైన,రాయికోడ్-మార్కెట్ కమిటీ చైర్మన్,మంతూర్ సుధాకర్ రెడ్డి...కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు, గ్రామలల్లోజరుగుతున్న,వివిద అభివృద్ధి పనులను పై,ప్రగతి నివేదిలు ప్రవేశ పెట్టినారు, చైర్మన్ మాట్లాడుతూ ఊరు,వాడ సమస్యల పరిష్కారమే పరామవదిగా ప్రతీఅధికారిపనిచేయాలి. వేగాంగఫైళ్ళక్లియరెన్స్,మరియు ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రత, నిర్ణయాలల్లో పారదర్శకత ఉండాలి తెలిపారు,నివేదికలు ప్రవేశ పెట్టడంలో నిర్లక్ష్యంగా ఉన్న కరెంట్ ఏఈ మరియు ఏ ఈ పి ఆర్ పైన ఆగ్రహం వ్యతం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో& ఎంపీడీవో, ఎంపీ ఓ, ఎం ఈ ఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. ఏ ఈ పి ఆర్, ఏ పీ ఓ, గ్రామాల సెక్రటరీ లు,అధికారులు,ప్రజా ప్రతినిధులు,గ్రామాల సర్పంచ్ లు&ఉపసర్పంచ్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ న్యాల్కల్ సిఆర్టి అనితకు ఆర్థిక సహాయం అందజేత



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా. నారాయణఖేడ్ న్యాల్కల్ కేజీబివి లో పనిచేసిన అనిత మృతికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ,టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా రూ. 1,30,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల పరమపదించిన కేజీబీవీ న్యాల్కల్ భౌతిక శాస్త్ర సిఆర్టి కే. అనిత సంస్మరణ సభ కేకే భవన్ సంగారెడ్డి లో నిర్వహించారు. ఈసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ మాట్లాడుతూ అనిత టీచర్ నైట్ డ్యూటీలో ఉండి అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయి హాస్పిటల్ లో చేరి వైద్యం పొందుతూ చనిపోవడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా కొంత ఆసరా ఇవ్వడం కోసం టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ పూనుకొని ఉపాధ్యాయుల ద్వారా విరాళాలు సేకరించి సహాయం చేయడం అభినందనీయమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యత కూడా తీసుకోకుండా దశాబ్దాలుగా సేవ చేసిన ఒక ఉపాధ్యాయురాలికి ఉద్యోగ భద్రత లేకపోవడం,కనీస వేతనాలు ఇవ్వకపోవడం మరియు చనిపోయిన సందర్భంలో అంత్యక్రియల ఖర్చులు,ఎక్స్గ్రేషియా చెల్లించకపోవడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని చనిపోతున్న కేజీబీవీ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియా, 20వేల అంత్యక్రియల ఖర్చులు ఇవ్వాలని,బేసిక్ పే ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి, కేజీబీవీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే విశాలాక్షి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు క్యాషోర్ ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి .సాయి తేజ, వి. అనురాధ, పి ప్రసన్న కేజీబీవీ విభాగం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి జిల్లా కమిటీ సభ్యులు టి. స్వప్న కేజీబీవీ ఉపాధ్యాయులు అనిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్య కృషీవలుడికి పట్టాభిషేకం



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యునిగా ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబును నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండున్నర దశాబ్దాలుగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను నడుపుతూ వేలాది మంది విద్యార్థులను ఘనాపాటీలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు 1996 నుండి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు కేంద్రంగా ప్రియదర్శిని విద్యా సంస్థలను నడుపుతూ విద్యారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇంజనీరింగ్ విద్యా రంగ అభివృద్ధిలో భాగస్వామిని చేస్తూ జె.యన్.టి.యు హైదరాబాద్ పాలకమండలి సభ్యుడిగా నియమించటం అవిభక్త ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యారంగానికి లభించిన గౌరవం. "కృషితో నాస్తి దుర్భిక్షం" తాను నమ్మిన విలువలు, నిరంతర తపన, పట్టుదలకు శ్రమను జోడించి విద్యాసంస్థలను అభివృద్ధి చేసి తరాలను నిర్మించిన డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.యన్.టి.యు పాలకమండలి సభ్యునిగా నియమితులవటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, డైరెక్టర్స్ అట్లూరి వెంకటరమణ, శ్రీరామినేని చలపతిరావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.గోపాల్, వి.రామారావు, డాక్టర్ నయీం పాషా, హెచ్,ఓడిలు డాక్టర్ యం.వెంకటేశ్వరరావు,ఐ.నరసింహారావు,డి.రమేష్, విజయలక్ష్మి,అనిత, జయమ్మ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ హర్షం వ్యక్తం చేశారు.

## బంట్వారంమొమిన్‌పేట్‌లో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



వికారాబాద్ 16ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో సంక్షేమ పథకాల అమలులో భాగంగా బంట్వారం మండల కేంద్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంట్వారం మండలానికి చెందిన లబ్ధిదారులకు 19 కళ్యాణలక్ష్మీ, 9 షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి జరుగుతుందని తెలిపారు. అనంతరం మొమిన్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా 79 కళ్యాణలక్ష్మీ, 9 షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయుక్తమవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అమర్ నాథ్ యాత్ర-2026 కు వెళ్లే యాత్రికులు తప్పనిసరి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలి

**: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ అమర్ నాథ్ యాత్ర-2026కు వెళ్లే యాత్రికులు తప్పనిసరి ఆరోగ్య ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి యాత్రికునికి తమ ఆరోగ్య పరిస్థితి, వయస్సు, శారీరక సామర్థ్యాన్ని పరిశీలించుకొని, సంబంధిత వైద్యుల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ఖమ్మం లోని రూమ్ నెం. 105 ఏ, ఫస్ట్ ఫ్లోర్ ఆరోగ్యశ్రీ రూమ్ లో జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ కొరకు యాత్రికులు తమతో పాటు ఆధార్ కార్డు/గుర్తింపు పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అవసరమైన వైద్య వివరాలు తీసుకురావాలని, ఇతర వివరాల కొరకు ఫోన్ నెంబర్: 8555862801 నందు సంప్రదించాలని మెడికల్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అజాగ్రత్త డ్రైవింగ్‌కు కళ్ళెం వేయండి డ్రంక్ అండ్ డ్రైవ్ వద్దు

**షాద్ నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 16 :షాద్‌నగర్ లో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో షాద్‌నగర్ డీసీపీ శిరీష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ బస్వం అప్ప, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,షాద్‌నగర్ పట్టణ ఎస్.హెచ్.ఓ కె. సీతారాం మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించి, అమూల్యమైన ప్రాణాలను రక్షించడం అని ఆమె తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి తమ ఇంటికి చేరుకోవాలనేదే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## మున్నూరుకాపు యువత మంథని నియోజకవర్గం ఇంచార్జిగా రౌతు నరేష్ పటేల్ నియామకం



మంథని, ఏప్రిల్-16,నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూర్యపల్లి గ్రామానికి చెందిన రౌతు నరేష్ పటేల్‌ను మున్నూరుకాపు యువత మంథని నియోజకవర్గం ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. మంథని నియోజకవర్గంలో మున్నూరుకాపు యువతను సంఘటితం చేయడం, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడం, సమాజ అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహించడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు సంఘం వర్గాలు పేర్కొన్నాయి. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌతు నరేష్ పటేల్ గతంలో కూడా పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవలు అందించారు. గ్రామస్థాయిలో యువతను సంఘటితం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం వంటి అంశాల్లో ఆయన పాత్ర ఉండటం వల్లే ఈ బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. ఈ నియామకంతో మంథని నియోజకవర్గంలో మున్నూరుకాపు యువత కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని, గ్రామ, మండల స్థాయిలో యువత భాగస్వామ్యం పెరుగుతుందని సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది. సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కొత్త ఇంచార్జికి సూచించారు.

## సమసమాజ నిర్మాణానికి తొలి అడుగు

**నవ నిర్మాణ సారధి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**కొందుర్గు మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 16: నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు షాద్ నగర్ నియోజకవర్గంలో ఒక బృహత్తర ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందేనని అయితే ప్రతి ఒక్కరు ఈ నిర్మాణ పనుల్లో భాగస్వాములై బాధ్యతగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని కొందుర్గు గ్రామంలో సువిశాల విస్తీర్ణంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులపై మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎమ్మార్వో అజమ్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్, మండల నాయకులు గోవర్ధన్, కాంట్రాక్టర్ విక్రమ్, స్థానిక నాయకులు కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజు గౌడ్, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ పురుషోత్తం రెడ్డి తదితరులు ఎమ్మెల్యే శంకర్ వెంట సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శంకుస్థాపన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ మినీ యూనివర్సిటీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కాబోతుందని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తను తెలియజేయాలని కోరారు. ఇదంతా మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రస్తుత గురుకుల వ్యవస్థలో ఒక్కో సామాజిక వర్గానికి ఒక్కో పాఠశాల ఉండగా, ఈ ఇంటిగ్రేటెడ్ సమీకృత విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే ప్రాంగణంలో, ఒకే గొడుగు కింద చదువుకోనున్నారనీ వివరించారు. ఇది విద్యార్థుల్లో కుల వివక్షను కూడా రూపుమాపుతుందని ఆశభావం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు అయితే తల్లిదండ్రులపై విద్యా ఆర్థిక భారం కనుమరుగు అవుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య కోసం పేద తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారనీ ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి వస్తే, రూపాయి ఖర్చు లేకుండా అత్యున్నత స్థాయి బోధన, భోజన, వసతి సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఇది వేలాది కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరటనివ్వనుందనీ నవ నిర్మాణ సారథి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు..

## ఉన్నత పాఠశాల గరికపాడు బడిబాట లో (12)మంది చేరిక



వైరా నేటి శుభోదయ: వైరా మండలం,గరికపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు గరికపాడు ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.2025-26 విద్యా సంవత్సరంలో 5 .వ.తరగతి లో ఉత్తీర్ణత సాధించిన (12) మంది విద్యార్థులకు 6.వ.తరగతి లో నూతనంగా అడ్మిషన్లు ఇవ్వడం జరిగింది . పి యస్ గరికపాడు నుండి (6)గురు,పియస్ లింగన్నపాలెం నుండి (3),పియస్ విప్పలమడక నుండి (2) మరియు యుపియస్ విప్పలమడక నుండి ఒకరికి రాబోయే విద్యా సంవత్సరానికి పాఠశాలలో ప్రవేశం కల్పించడం జరిగింది .ప్రభుత్వ పాఠశాలల్లో అమలు పర్చబడుతున్న ఈసీఆర్ , ప్రోగ్రామి మరియు ప్రభుత్వం పాఠశాలల్లోమౌలికసదుపాయాలు ,విద్యార్థుల సామర్థ్యాల స్థాయి మెరుగుపడటం తో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, డి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సరస్వతి,రాజశ్రీ,రవికుమార్,లత మాధురి ,గోవర్ధన్ రెడ్డి,సౌజన్య మరియు సిఆర్పీ ఏసుకృప , హైస్కూలుఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు లతిఫ్ కు సత్కారం




వైరా నేటి శుభోదయ: వైరా మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాజ సేవకుడు షేక్ లతీఫ్ గరికపాడు ప్రధానోపాధ్యాయులుడి.సత్యనారాయణ ఆధ్వర్యంలో చిరు సత్కారం జరిగింది.పదవ తరగతి విద్యార్థులను గరికపాడు ఉన్నత పాఠశాల నుండి పరీక్షా కేంద్రాలకు ప్రతిరోజూ ఉచితంగా తీసుకు వెళ్లి అక్కడ పరీక్ష వ్రాసిన అనంతరం వారిని తమ సొంత బిడ్డలా భావించి వారిని మరల ఇంటికి పంపించి ఉచిత సేవ చేసినందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాతో సత్కరించారుడ.రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సహాయం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో 38, తెలంగాణలో 26 స్థానాలు : అమిత్ షా



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. తమిళనాడు, కర్ణాటకలోనూ సీట్లు పెరుగుతాయని స్పష్టం చేశారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు.

# మహిళా మణులకు ఉపాధికాంతులు

**గ్రామాభివృద్ధిలో సర్పంచులు కీలకం కావాలి..**

**ప్రతి లబ్ధిదారుడికి ఫలితాలు అందిస్తాం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..**

**హాజరైన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 16 : మహిళా మణులకు ఉపాధికాంతులు అందించి వారు జీవితంలో నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ దివ్య దేవరాజ్ అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగా మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికి తెలంగాణలోని 558 మండలాలలో మహిళలను బస్సులకు యజమానులను చేసినట్లు వెల్లడించారు. కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్న, కాంట్రాక్టు పద్ధతిలో బస్సులు తీసుకోవాలన్న ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతలను మహిళలకు అప్పగించి ఉపాధి దిశగా వారిని ముందడుగు వేయించడమే కాకుండా, బస్సుల కొరత కూడా తీర్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేవలం బస్సులు మాత్రమే కాకుండా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులను కూడా మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల భవనాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్మాణం తలపెట్టిందని. ఇందులో భాగంగా మూడు నెలల్లో 8000 భవనాలను నిర్మించేందుకు శ్రీకారం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ద్వారా మహిళా సంఘానికి స్థలాన్ని మహిళలు తమ హక్కుగా తీసుకున్నరని, తమకు స్థలం కేటాయిస్తేనే ఓటు వేస్తామని చెప్పి మరి సాధించుకోవడం మహిళా చైతన్యానికి నిదర్శనమని అన్నారు. మహిళలలో అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకమని, 15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకొని సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు సహకారం అందించే సర్పంచులకు మాత్రమే సిసి రోడ్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

### అసెంబ్లీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మహిళల సాధికారికత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో ఉందని, ప్రభుత్వం అందించిన సహకారాలను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంతాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతారని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు చాలావరకు ఇప్పటికే పూర్తి కాగా, మిగతావి చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలు సర్పంచ్లు తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పురపాలికలో ప్రతివార్డు, నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు...

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో

# సమగ్ర మార్పు తీసుకురావాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు**

**- స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి**

**- కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, తొందరలోనే సుమారు 10 వేల ఇళ్ళ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ

# అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం

**జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం**

**జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండ చూడాలి**

**ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి**

**-తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి**




మేడ్చల్: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో నిర్వహించాల్సిన మహా సభలను మే 15లోగా నిర్వహించాలని మరికొన్ని జిల్లాల సభలను జూన్ 15 లోపు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు మూడు మాసాల కాలంలో ప్రమాదాలు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేశన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఐజేయు ప్లీనరీలో చేసిన తీర్మానం మేరకు హైదరాబాద్ లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సును ఏర్పాటు చేయాలని, జాతీయ న్యూస్ పేపర్స్ కన్ఫడరేషన్ జాతీయ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని తీర్మానించారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణ చేసేందుకు గాను, సీనియర్ పాత్రికేయులతో త్రిసభ్య కమిటీని నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశ నిర్వహణకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆతిథ్యాన్ని ఇచ్చింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

### నందిని సిద్ధారెడ్డికి సన్మానం..

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన నందిని సిద్ధారెడ్డిని టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించింది. గురువారం అంతాయిపల్లిలోని ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన టి యు డబ్ల్యూ జే రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన 55 ఏళ్ల సాహిత్య జీవితంలో టి యు డబ్ల్యూజె తో తనకు 50 ఏళ్ల అనుబంధం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు.



# ఒక నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం

## - రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఏసీపీ సారంగపాణి హెచ్చరిక




చింతకాని, నేటి శుభోదయ ::: రోడ్డు మీద వాహనం నడిపేటప్పుడు చేసే చిన్న నిర్లక్ష్యం కూడా నిండు ప్రాణాలను బలిగొనాల్సిన పరిస్థితి తీసుకురాగలదని వైరా ఏసీపీ సారంగపాణి హెచ్చరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన " అరైవ్ - అలైవ్ రోడ్డు సేఫ్టీ క్యాంపెయిగిన్ 2006" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని బస్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, వాటిలో ఎక్కువ భాగం డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ఒక్క క్షణం అజాగ్రత్త ఒక కుటుంబాన్ని జీవితాంతం విషాదంలో ముంచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ పెట్టుకోవడం మాత్రమే కాకుండా దాని పట్టీ బిగించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ప్రమాద సమయంలో తలను రక్షించేది హెల్మెట్ మాత్రమేనని, అది ప్రాణాలకు కవచంలాంటిదని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి చర్యలు కేవలం మన ప్రాణాలనే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు.కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఆటోలు నడిపే వారు రాత్రివేళల్లో రిఫ్లెక్టర్లు, రేడియం స్టిక్కర్లు వినియోగించాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడగలవని అన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కన్నా ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ భద్రతను తామే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్, ఎస్సై వీరేందర్, ఏఎస్ఐ సువర్ణ బాబు, ఉప సర్పంచ్ చంద్రకాంత్ నర్సరావు, చింతకాని పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## తెలంగాణ ఉద్యమంపై అవగాహన లేక చేసిన వ్యాఖ్యలు అసహ్యం,

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 16: పార్లమెంట్‌లో తెలంగాణఆంధ్రప్రదేశ్ విభజన అంశంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం అనేది లక్షలాది ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలితం. అలాంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని తక్కువ చేసి చూపే విధంగా మాట్లాడటం సరైనది కాదని, తెలంగాణ ప్రజల భావోద్వేగాలు, ఆత్మగౌరవం పట్ల గౌరవం చూపడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. విభజన తర్వాత కూడా రెండు రాష్ట్రాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ఈ సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు అనవసరమైన వివాదాలకు దారితీస్తాయని, పార్లమెంట్‌లో తెలంగాణఆంధ్రప్రదేశ్ విభజనపై బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను ఖండించకపోవడం అక్కడ ఉన్న మన తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీల వైఖరి అత్యంత దురదృష్టకరమని అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం, అమరుల త్యాగాలను అవమానించేలా వ్యాఖ్యలు వస్తే వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## 18న జాబ్ మేళా నిర్వహణ: జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ( ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్‌ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాజేష్ యాదవ్




శామీర్ పేట, ఏప్రిల్ 16: జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి షామీర్పేట డివిజన్ అంతయిపల్లి లోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగిన టియుడబ్ల్యూజే రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ జయపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, అలియాబాద్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్ లను మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి బాలరాజు, వెంకట్రాంరెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా మెమెంట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటానని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, జిల్లా ఆర్టిఏ నెంబర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి,మూడు చింతల పల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, గుల్లపోచంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జయకేతనం- 467 మార్కులతో ప్రతిభ

## బోనకల్ విద్యార్థి విజయగాథ



బోనకల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బోనకల్‌కు చెందిన కొణతాలపల్లి పార్ధ సాయి అన్వేష్ సీబీఎస్సీ పదో తరగతి ఫలితాలలో మెరుగైన ప్రతిభ కనబర్చాడు. ఖమ్మంలోని హార్వెస్ట్ స్కూల్‌లో చదువుతున్న అతడు 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించాడు. అన్వేష్ తల్లిదండ్రులు కొణతాలపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి. ఫలితాల అనంతరం ఆనందం వ్యక్తం చేసిన అన్వేష్, మంచి ఫలితాలు సాధించడంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని తెలిపాడు. విద్యార్థి సాధించిన విజయానికి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు, బంధువులతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# మారనున్న రంగారెడ్డి రాజకీయ సమీకరణాలు!

### కొత్తూరు కొత్త అసెంబ్లీగాపాత కోటలకు బీటలు!




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 16: రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోనున్నాయనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.కేంద్ర స్థాయిలో చేపట్టబోయే డీలిమిటేషన్ ప్రక్రియతో జిల్లాలోని ప్రస్తుత నియోజకవర్గాల రూపురేఖలు తారుమారు కావడం ఖాయం అన్న అభిప్రాయం బలపడుతోంది.ముఖ్యంగా షాద్‌నగర్ పరిధిలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారబోతుందన్న చర్చ జోరందుకుంది.

### కొత్తూరు ఎంట్రీతో సమీకరణాలు తారుమారు

జిల్లాలోని అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదిగిన కొత్తూరుడ ఇప్పుడు రాజకీయంగా కూడా కీలక కేంద్రంగా అవతరించే సూచనలు కనిపిస్తున్నాయి. తాజా అంచనాల ప్రకారం కొత్తూరు ప్రత్యేక శాసనసభ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని సమాచారం.ఇది జరిగితే ప్రస్తుతం ఉన్న నాయకుల బలాబలాలు పూర్తిగా మారిపోవడం ఖాయం.

### మహేశ్వరం కుదేలవుతుందా

ప్రస్తుతం ప్రభావవంతమైన నియోజకవర్గంగా ఉన్న మహేశ్వరం నుంచి పలు గ్రామాలు వేరుచేసి కొత్తూరు నియోజకవర్గంలో విలీనం చేసే ప్రతిపాదన చర్చనీయాంశమైంది. అమీర్‌పేట్‌తో పాటు దాని పరిసర మండలాలు కొత్తూరు వైపు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇది మహేశ్వరం రాజకీయ సమీకరణాలను బలహీనపరుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

### కొత్త నియోజకవర్గాల వరద

జనాభా ప్రాతిపదికన జిల్లాలో మరిన్ని కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గచ్చిబౌలి, నార్సింగి, శంషాబాద్, మణికొండ, మియాపూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు ప్రత్యేక నియోజకవర్గాలుగా మారే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఇది నగర పరిసర ప్రాంతాల్లో రాజకీయ పోటీని మరింత ఉత్కంఠభరితంగా మార్చనుంది.

### షాద్‌నగర్ రాజకీయాలకు షాక్

ఇప్పటివరకు స్థిరంగా ఉన్న షాద్‌నగర్ రాజకీయాలు కూడా ఈ మార్పులతో కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓటర్ల సమీకరణాలు మారిపోవడం, కొత్త నాయకులకు అవకాశాలు రావడం, పాత నేతలు తమ స్థావరాలను కోల్పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

### ఎవరికి లాభం ఎవరికి నష్టం

డీలిమిటేషన్ తర్వాత కొత్త నాయకులు రంగంలోకి రావడం ఖాయం. అయితే ప్రస్తుత శక్తివంతమైన నేతలకు ఇది పెద్ద సవాలుగా మారే అవకాశముంది. కొత్తూరు నియోజకవర్గం ఎవరికి వరమవుతుందో, ఎవరికి శాపమవుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగాడ డీలిమిటేషన్ కేవలం సరిహద్దుల మార్పు కాదుడ రంగారెడ్డి రాజకీయ భవిష్యత్తును తిరగరాయబోయే శక్తిగా మారుతోంది..

# మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి సమీక్ష సమావేశం



వనపర్తి జిల్లా చిన్నంబావి, ఏప్రిల్ 16 నేటి శుభోదయ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవనీయులైన మండల ప్రత్యేక అధికారి డిపిఓ రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో వివిధ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల వివరాలు, ఆర్థిక వ్యయం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా వెల్లడించిన ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి:

రైతు భరోసా: 10,820 మంది లబ్ధిదారులకు రూ.16.57 కోట్లు, మొత్తం విస్తీర్ణం 27,622 ఎకరాలు రైతు రుణమాఫీ: 4,009 మంది రైతులకు రూ.3,413.42 లక్షల రుణమాఫీఇందిరమ్మ ఇళ్లు: 294 లబ్ధిదారులకు రూ.379.00 లక్షలు మంజూరు ఉచిత విద్యుత్ (200 యూనిట్లు): 4,739 మంది లబ్ధిదారులు చేయూత పెన్షన్లు: 12,520 మంది లబ్ధిదారులు స్వయం సహాయక సంఘాలు: 123 సంఘాలు వడ్డీ లేని రుణాలు: 1,417.63 లక్షలు, సంఘాలకు రూ.23 కోట్లు ఇందిరమ్మ శారీస్: 9,250 పంపిణీ న్యూ రేషన్ కార్డులు: 9,502 దరఖాస్తులు, 3,344 కార్డులు జారీ వరి ధాన్యం సేకరణ (2025-26): 786 మంది రైతుల ఖాతాల్లో రూ.10,83,63,488 జమ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం: 83,217 పని దినాలు, రూ.2.56 కోట్ల వేతనాలు, 680 పనులు చేపట్టినవి సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామస్వామి, ఎమ్మార్వో శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎస్సై రామన్ గౌడ్ పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం సమక్షంలో ప్రజాప్రతినిధులు, 17 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొని మండలంలో నెలకొన్న తీవ్ర సమస్యలను ఎత్తిచూపారు.నూతనంగా మండలం ఏర్పడిన అప్పటినుండి మండలంలో సరైన వైద్యసదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హాస్పిటల్ లేక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిన్నంబావిలో నూతన ఆసుపత్రిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో టీబీ పేషెంట్లు 56 షుగర్ పేషెంట్లు, 730 డెంగి కేసులు, 23 మలేరియా కేసులు నమోదైనట్లు గుర్తించామని తెలిపారు.ఏపీఓ ధనుంజయరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని, కూలీలకు కనీస వేతనం రూ.307 చెల్లిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ రైతుల సమస్యలను వివరించారు. రైతు భరోసా 10 820 రైతులకు 16 కోట్ల 57 లక్షల రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు సాగుభూమి 27,622 పంటలకు జమ చేశామన్నారు రైతు బీమా 18 మంది చనిపోగా వారికి నామిని అకౌంట్లో 5 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు అయితే అధికారుల సమాధానాలు సంతృప్తికరంగా లేవని ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచులకు తెలియకుండా డిగ్రీ పూర్తి కాని వ్యక్తులను రైతు సర్వేలకు నియమించడంపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమస్యలపై అధికారులు స్పందించడం లేదని, "ఎప్పుడో ఒకసారి వచ్చి వెళ్లిపోతున్నారు" అంటూ విమర్శలు గుప్పించారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించిన సర్పంచులు, వెంటనే కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.మహిళా సంఘాల విషయానికి వస్తే, 9,250 చీరలు పంపిణీ చేసినట్లు ఏపీఎం తెలిపారు. అయితే మహిళా సంఘాల్లో రూ.7 లక్షల వరకు నిధుల దుర్వినియోగం జరిగినట్లు సర్పంచులు ఆరోపించారు. ఇటీవల ఆడిట్ నిర్వహించగా అవకతవకలు బయటపడ్డాయని పేర్కొన్నారు. ఈ విషయంపై డిఆర్డిఓ, కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యుత్ శాఖ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఫారెస్ట్ అధికారులు నర్సరీల ద్వారా మొక్కల నాటకం చేపడుతున్నామని, రోడ్ల పక్కన చెట్లు నరికి వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొత్తానికి, చిన్నంబావి మండల సమీక్ష సమావేశం సమస్యల పర్వంగా మారింది. ప్రజల ఆవేదనకు అధికారులు ఎంతవరకు పరిష్కారం చూపుతారో చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా కుట్టుమిషన్ శిక్షణ ముగింపు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులు, స్థానిక మహిళల కోసం ఫిబ్రవరి 12వ తేదీ నుండి నేటి వరకు నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు వేడుకలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు ఎంతో ఉత్సాహంతో శిక్షణలో పాల్గొని, నైపుణ్యాలను పూర్తిస్థాయిలో నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకోసం ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వైస్ ప్రిన్సిపాల్ ఏజే రామారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లతో పాటు, డ్రెస్ కుట్టడానికి అవసరమైన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ బొంద్యాలు మాట్లాడుతూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రవీణ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ సావిత్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామలా దేవి, అధ్యాపకులు రమాదేవి, డాక్టర్ ఏ. చరిత్ర, డాక్టర్ వెంకన్న, ఇతర అధ్యాపక బృందం, అలేఖ్య, రేవతి, వినీల, యాస్మిన్, అశ్విని, నాగేశ్వరి, అర్చన, యామిని, మనీ, దీప్తి, నందిని, పూజిత, నిహారిక తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త ఆశగా ఎంఎస్ అకాడమీ ప్రారంభం



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఎస్ అకాడమీ సెంటర్‌ను జ్యోతి ప్రజ్వలనతో సర్పంచ్ సంతోష శ్రీశైలం యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హాజరై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ అకాడమీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి కోచింగ్ సౌకర్యాల లేమి కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యకు పరిష్కారంగా ఈ సెంటర్ పనిచేస్తుందన్నారు.ఎంఎస్ అకాడమీలో నవోదయ, పాలిటెక్నిక్, గురుకుల, టీఎస్ఆర్జెసీ వంటి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించడంతో పాటు గణిత మెలకువలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు సమగ్ర మార్గదర్శకత్వం అందించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది లింగం, గోపని భీమయ్య, సోంటె ఎల్లయ్య, కడుపు మల్లేష్, గోపని నరేష్, ఎ మల్లేష్, మహమ్మద్ రజాక్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి చేరుకున్న 108 తల్లి, శిశువు ప్రాణాలు కాపాడిన సిబ్బంది



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట్ మండల పరిధిలోని లింగంధన గ్రామంలో అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా స్పందించి తల్లి, శిశువు ప్రాణాలను రక్షించారు. గ్రామానికి చెందిన సునీత కుమారికి అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 సేవలకు కాల్ చేశారు. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసి ప్రథమ చికిత్స అందించారు. ఇఎంటి కె. చంద్రయ్య, పైలట్ బి. పరుశు రాములు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ అత్యవసర పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొన్నారు. వారి కృషితో సురక్షితంగా ప్రసవం జరగగా తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో ఆనందం నెలకొంది. సమయానికి స్పందించిన 108 సిబ్బందిపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండల ఎఫెక్ట్‌తో వెలవెలబోయిన చిన్నంబావి సంత




వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి, ఏప్రిల్ 16 మండల కేంద్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగి ప్రజల సాధారణ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. ఉదయం 9 గంటలకే రోడ్లపైకి రావడం కష్టంగా మారగా, సాయంత్రం వరకూ వేడి తగ్గక ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఈ ఎండల ప్రభావం చిన్నంబావి వారాంత సంతపై తీవ్రంగా పడింది. సాధారణంగా జనాలతో కిటకిటలాడే సంత ఈసారి వెలవెలబోయింది. గురువారం సంత రోజు అయినప్పటికీ కొనుగోలుదారులు లేకపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మధ్యాహ్నానికి సంత ప్రాంగణం పూర్తిగా ఖాళీగా మారింది. ఎండ తాపాన్ని తట్టుకోలేక కూరగాయలు, పండ్లు అమ్మే చిన్న వ్యాపారులు అమ్మకాలు లేక నష్టపోయామని వాపోయారు."ఎండల కారణంగా ప్రజలు బయటకు రావడం లేదుడ రోజంతా కూర్చున్నా అమ్మకాలు లేవు" అని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తూ,అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## శంషాబాద్ మండల స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్




రాజేంద్రనగర్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శంషాబాద్ మండల స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..ప్రజలకు చేరువైన పాలన, వేగవంతమైన అభివృద్ధి, గ్రామీణ స్థాయిలో సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతి వర్గానికి సంక్షేమం సమానంగా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొంటూ అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్,మండల అధికారులు,శంషాబాద్ మండలంలోని సర్పంచులు,స్థానిక నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భారీగా పలికిన కొబ్బరికాయ వేలం ధర



హైదరాబాద్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.వెంకన్న,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కొబ్బరి కాయ,పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాటను నిర్వహించారు.ఒక సంవత్సర కాలం పరిమితి గల వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అత్యధిక వేలం పాటను యాదమ్మ 3,80,000 (అక్షరా మూడు లక్షల ఎనభై వేలుకు) కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు.తేది 15మే 2026 నుంచి వచ్చే సంవత్సరం16మే 2027 వరకు పాట అమలులో ఉంటుంది.పాట సమయంలో సూచించిన నిబంధనలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులు,డా తులసి వెంకట రమణా చార్యులు,క్లార్క్ సంద్ర సుధాకర్,ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాది శంకర్,హేమంత్ కుమార్,పి గణేష్(కన్నా),సంజీవ్ రవీంద్రారెడ్డి,అనిత,పద్మావతి,సురేష్ సింగ్,భక్తులు కామేష్ రావు,లక్ష్మణ్ పద్మావతి,వెంకటా చారి,ఏం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేగం కాదు ప్రాణం ముఖ్యం!

**ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి**



సంగారెడ్డి రూలర్ వేగం కన్నా ప్రాణం ముఖ్యమని సంగారెడ్డి రూలర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదకర మలుపుల వద్ద చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. "ఒక్క క్షణం నిర్లక్ష్యండ జీవితాంతం శిక్ష!" అని ఆయన స్పష్టం చేశారు. మద్యం తాగి డ్రైవ్ చేస్తేడ అది డ్రైవింగ్ కాదు, మరణానికి ఆహ్వానం! హెల్మెట్ లేకుండా బయలుదేరితేడ ఇంటికి చేరే గ్యారంటీ లేదు! ట్రిబుల్ రైడింగ్ చేయొద్దని ! లైసెన్స్ లేకుండా వాహనం నడపడండ చట్టానికి సవాల్! "వేగం మీ స్టైల్ కావచ్చుడ కానీ సేఫ్టీ మీ బాధ్యత!" ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, కుటుంబాలకు సురక్షితంగా చేరాలని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. .

## పొదుపును అలవాటు చేసుకోవాలి




ఏన్కూరు, నేటి శుభోదయ::పొదుపు అలవాటు చేసుకోవాలని ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జగన్ అన్నారు. గురువారం ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యాంకు సేవలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పొదుపు వల్ల భవిష్యత్తులో కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. .బ్యాంకు సేవలు,సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగించారు. వాట్సప్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వాసవి దేవి, ఉపాధ్యాయులు రాఘవరావు, పుల్లయ్య, శంకర్రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నితిన్ నబిన్ ను అభినందించిన బిజెపి పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్రెడ్డి



రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నేటి శుభోదయ): రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన దేశ సేవలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందించిన బిజెపి పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్రెడ్డి.భారతీయ జనతా పార్టీని యువతకు మరింత చేరువ చేస్తూ,కొత్త దిశగా ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ బొక్క బాల్రెడ్డి తెలిపారు.

## రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తాం

**జీవో 252 లో అవసరమైన మేరకు సవరణలు చేస్తాం**

**జర్నలిజంతో సంబంధం లేనివారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా చూడాలి**

**ఎలైట్ పీపుల్స్ నుంచి జర్నలిస్టులను తొలగించాలి**

**-తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి**




నేటి శుభోదయ) మేడ్చల్:ఏప్రిల్16: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాలు, జర్నలిస్టుల అభ్యర్థన మేరకు 252 జీవోలో, అవసరమైన




మేరకు సవరణలు చేసి డిపిఆర్ఓలకు పంపిస్తామని చెప్పారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని సూచించారు. గతంలో కంటే మెరుగైన జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు జారీ చేసే కార్డుల విషయమై సబ్ కమిటీ వేశామని ఆ కమిటీ నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద పత్రికల జర్నలిస్టులేవరికీ అన్యాయం జరగదని, ఆయా పత్రికల్లో డెస్క్ సబ్ ఎడిటర్లుగా పనిచేస్తున్న వారందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తారని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వారికి కూడా అవగాహన కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు అభ్యంతరకరమైందని, ఐఏఎస్, ఐపిఎస్ లు, ఎమ్మెల్యేల జీవితాలతో జర్నలిస్టులను పోల్చడం అభ్యంతర కరమైందన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, ఇటీవల విజయవాడలో జరిగిన ఐజేయు ప్లీనరీ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సంఘం సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలని, సంఘం బలోపేతం కోసం పాటుపడాలని, సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, పనిచేయడం ముఖ్యమన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో నిర్వహించాల్సిన మహా సభలను మే 15లోగా నిర్వహించాలని మరికొన్ని జిల్లాల సభలను జూన్ 15 లోపు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు మూడు మాసాల కాలంలో ప్రమాదాలు, అనారోగ్య కారణాలవల్ల మరణించిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేశన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఐజేయు ప్లీనరీలో చేసిన తీర్మానం మేరకు హైదరాబాద్ లో జాతీయ మహిళా జర్నలిస్టుల సదస్సును ఏర్పాటు చేయాలని, జాతీయ న్యూస్ పేపర్స్ కన్ఫడరేషన్ జాతీయ సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని తీర్మానించారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై నమోదవుతున్న కేసులపై నిజానిర్ధారణ చేసేందుకు గాను, సీనియర్ పాత్రికేయులతో త్రిసభ్య కమిటీని నియమించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశ నిర్వహణకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆతిథ్యాన్ని ఇచ్చింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు,రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశంలో

**:ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 16 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల కన్వెన్షన్ హాల్ వేదికగా ఈరోజు "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వివిధ శాఖల పనితీరుపై దిశానిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే గారు రెవెన్యూ, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ, ఐకేపీ, మరియు హౌసింగ్ శాఖల అధికారులతో గ్రామాల వారీగా పెండింగ్లో ఉన్న పనుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని సూచించారు.పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని, మహిళా సంఘాల బలోపేతానికి ఐకేపీ అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించి, గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### బిజేపి ఎం పి మాటలను తప్పుబట్టిన ఎంపీ వద్దిరాజు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపికి చెందిన ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజనతో పోల్చడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం యావత్ ప్రపంచానికి తెలిసిందేనని,ఈ వాస్తవాన్ని మర్చిపోయి సూర్య దేశ విభజనతో పోల్చడం దుర్మార్గమన్నారు.దేశ అత్యున్నత చట్టసభలో కనీస అవగాహన లేకుండా మాట్లాడిన ఆయన తెలంగాణ ప్రజలను అవమానించడమే అని, చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన తెలంగాణకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ ఎంపీలు కర్ణాటకకు చెందిన తేజస్వీ సూర్య చేసిన అసందర్భ, అసంబద్ధ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని ఎంపీ వద్దిరాజు కోరారు.

### వడ్డెబోయిన సారధ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కుట్టు మిషన్ ల పంపిణి




ఖమ్మం, అక్షిత మీడియా ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద అర్హులైన 25వ డివిజన్ మైనార్టీ లబ్ధిదారులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక స్వహలంబన కొరకు చేయూతనిచ్చి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమం తుమ్మల నాగేశ్వరావు కి రెండు కళ్ళు లాంటివి అని దానిలో భాగంగా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరవేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్, అనిశెట్టి గిరి, జానీ, గోజ వీరన్న, లబ్ధిదారులు షరీఫా, అలక్షా, మున్వర్ సుల్తానా, షకీరా తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన హక్కుల పోరాటానికి కార్తీక్ రెడ్డి మద్దతు




రాజేంద్రనగర్,ఏప్రిల్ 16(నేటి శుభోదయ):తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు.గురువారం రాజేంద్రనగర్ శివరాంపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద జరుగుతున్న ధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదని పేర్కొన్నారు.ఆరు ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం వారు చేస్తున్న పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థలో సేవలందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని,తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్,అర్చన జైప్రకాష్,శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్,సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్, హైమద్ పటేల్,మైలర్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్,కొంపల్లి జగదీష్,ఎడ్లకడి సూర్యం,జె సునీల్,రామకృష్ణ,అశోక్ కుమార్, అరుణ్ ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్,రిషి,హర్షత్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### అక్రిడిటేషన్ రాయితీ కోసమే.. "అది లేకున్నా జర్నలిస్టే..

**"-జెఎస్ఎస్ నేత సిలువేరు శ్రీనివాస్**

**-కార్డు ఉంటేనే పాత్రికేయుడు అనే ప్రచారం సరికాదు**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 16 నేటి శుభోదయ: జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ అనేది కేవలం రైల్వే, బస్ పాస్, హెల్త్ కార్డ్ లాంటి రాయితీల కోసమేనని, అది ఉంటేనే నిజమైన జర్నలిస్ట్ అని ప్రచారం చేయడం అవగాహనా రాహిత్యమని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఇటీవల సోషల్ మీడియాలో, కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో జరుగుతున్న చర్చపై స్పందించారు. "ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ(ఐఅండ్ పిఆర్)ఇచ్చే అక్రిడిటేషన్ కార్డు కేవలం ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రవేశం, ప్రయాణ రాయితీలు, వైద్య సౌకర్యాల కోసం ఇచ్చే గుర్తింపు మాత్రమే, అది జర్నలిస్టుకు కొలమానం కాదు" అని శ్రీనివాస్ తెలిపారు.

పల్లె విలేకరే నిజమైన జర్నలిస్ట్: "గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో చిన్న పత్రికల్లో పనిచేసే వందలాది మంది విలేకరులకు అక్రిడిటేషన్ ఉండదు. మరి వాళ్లను జర్నలిస్టులు కాదనగలమా? పల్లెలో తాగునీటి సమస్యను, రోడ్డు గుంతను, రైతు కష్టాన్ని వెలుగులోకి తెచ్చేది వారే, కలంతో ప్రజల పక్షాన నిలబడే నిజాయితీనే అసలైన అర్హత" అని ఆయన పేర్కొన్నారు. కొంతమంది కొత్తగా వచ్చినవారు అక్రిడిటేషన్ను ఒక హోదాగా భావించి సీనియర్లను, గ్రామీణ విలేకరులను చిన్నచూపు చూడటం సరికాదని సిలువేరు శ్రీనివాస్ అన్నారు. వృత్తి ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించడం, సమాజం పట్ల బాధ్యతతో మెలగడమే జర్నలిస్టుకు అసలైన కొలమానం, కార్డు కాదని ఆయన ఉద్ఘాటించారు.

మోసాలపై హెచ్చరిక: కొంతమంది అక్రిడిటేషన్ ఇప్పిస్తామని చెప్పి 20 వేల నుండి రూ" 60 నుండి 70 వేల వరకు డిమాండ్ చేస్తున్నట్టు వింటున్నామని, ఇలాంటి మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ హెచ్చరించారు.జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలని, అక్రిడిటేషన్ ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరూ జర్నలిస్టేనని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

### టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ నేతలకు సన్మానం.

**సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 16 (నేటి శుభోదయ):టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్కు అధ్యక్షుడిగా జగదీష్,ముఖ్య కార్యదర్శిగా డా.ఎం.ఎస్.ముజీబ్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వన నాన్-టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని టీఎన్జీవో భవన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన నాయకత్వాన్ని సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో నాన్-టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య,కార్యదర్శి చెంచురామయ్య మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యలు పరిష్కార దిశగా యూనియన్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.నాన్-టీచింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో,వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా యూనియన్ ముందుండాలని సూచించారు.ఉద్యోగుల సేవా భద్రత,వేతనాల సరైన అమలు,పదోన్నతుల విషయంలో పారదర్శక విధానాలు తీసుకురావడంలో యూనియన్ కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు.అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం బలమైన పోరాటాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.రత్నం,వెంకటస్వామి,కె.ముఖేష్,సంజీవరావు,రాజు,బెంజిమెన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.